**ఉష్ణోగ్రత** (అంచనా)

| 19-6-2025 | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| గుంటూరు | 37 | 28 |
| తెనాలి | 38 | 28 |
| నరసరావుపేట | 37 | 27 |
| బాపట్ల | 37 | 28 |
| రెంటచింతల | 37 | 28 |
| చీరాల | 37 | 28 |

అమరావతిలో..



నాగార్జున వర్సిటీలో..



## ఆకట్టుకున్న యోగాంధ్ర

అంతర్జాతీయ యోగా దినోత్సవం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు రోజుకో థీమ్‌తో యోగా ఆసనాలతో ఆకట్టుకుంటున్నారు. బుధవారం పల్నాడు జిల్లాలో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన అమరావతిలోని ధ్యానబుద్ధ ప్రాజెక్టు వద్ద, కృష్ణానదీ తీరాన, వేలాది మందితో యోగాంధ్ర నిర్వహించారు. గుంటూరు సమీపంలోని ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో వర్సిటీ, అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎనిమిది వేల మంది యోగాసనాలు వేశారు. అటు అమరా వతిలో ఇటు నాగార్జునవర్సిటీలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో గుంటూ రు, పల్నాడు జిల్లా కలెక్టర్లు, నాగలక్ష్మి అరుణ్‌బాబులతో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

- అమరావతి, పెదకాకాని (ఆంధ్రజ్యోతి)



అసెంబ్లీ పునాదుల కోసం గుంతలు తీసేందుకు వచ్చిన డ్రిల్లర్

## ఐకానిక్ అసెంబ్లీ పనులు .. ప్రారంభం

- ఏర్పాట్లలో కాంట్రాక్టు సంస్థ
- రెండు నెలలుగా భూమి పరీక్షలు
- ఇప్పటికే మొదలైన ఐకానిక్ సెక్రటేరియట్ 1, 2 టవర్ల పనులు

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి గుండెకాయ అయిన ఐకానిక్ అసెంబ్లీ నిర్మాణ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమయింది. రాజధాని మొత్తానికి తలమానికమైన ఈ నిర్మాణ కాంట్రాక్టును పొందిన ఇంజనీరింగ్ సంస్థ సోమవారం నుంచి పనులను ప్రారంభించింది. నిర్మాణ ప్రాంతంలోకి భారీ డ్రిల్లర్లు, సరంజామాను తరలించి ఏర్పాట్లు చేసుకుంటోంది.

**● రెండు నెలలుగా కొనసాగుతున్న పనులు**

రాజధాని అమరావతిలో 103 ఎకరాల్లో దాదాపు 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 250 మీటర్ల ఎత్తులో వ్యూ పాయింట్ ఉండేలా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక నిర్మాణం కావడంతో నిర్మాణ సంస్థ అనేక జాగ్రత్తలు తీసుకుంటోంది. రెండు నెలలుగా అక్కడి భూమి స్వభావం, నాణ్యతపై అధ్యయనం చేస్తోంది. నిర్మాణానికి కావాల్సిన కొలతలు తీసుకుంటోంది. ఆ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కాగా సోమవారం నుంచి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భారీ డ్రిల్లర్లను నిర్మాణ స్థలంలోకి తరలించి సిద్ధం చేసుకుంటున్నారు. నిర్మాణ పునాదుల కోసం కావాల్సిన గుంతలు తీసే పనులు ప్రారంభించారు.

**● గత వారమే మొదలైన జీఏడీ టవర్ల నిర్మాణ పనులు**

కిందటివారమే జీఏడీ, సెక్రటేరియట్ టవర్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పరిపాలనా భవనాన్ని 17.03 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 47 అంతస్తులతో నిర్మిస్తున్నారు. దీంతోపాటు 68.88 లక్షల చదరపు అడుగలు విస్తీర్ణంలో 40 అంతస్తులు ఉండేలా సెక్రటేరియట్ భవనాలను నిర్మించాలని ప్రభుత్వం భావించింది. దీనికి సంబంధించిన ఎల్‌ఓసీలు ఈనెల 2న పూర్తయ్యాయి. మొత్తం రూ. 3,673.44 కోట్లకు టెండర్లు ఖరారయ్యాయి. దీంతో సెక్రటేరియట్ టవర్ 1, టవర్ 2ల పనులు ప్రారంభమయ్యాయి. కిందటి వారమే పనులు ప్రారంభం కావడంతో పునాదుల్లోకి చేరిన నీరు, బురదను ఇప్పటికే తొలగించివేశారు. ఇప్పటికే కొంతమేర నిర్మాణం జరిగి ఉన్న రాఫ్ట్ ఫౌండేషన్ల వద్ద సేఫ్‌హోల్డులు నిర్మించుకుని తదుపరి పనులకు సన్నద్ధమవుతున్నారు. భారీ వాహనాలు నేరుగా రాఫ్ట్ ఫౌండేషన్ వద్దకు చేరుకునేలా రోడ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేసుకున్నారు. పాడైపోయిన ఐరన్‌రాడ్లను వెల్డింగ్ ద్వారా కట్ చేసి తొలగిస్తున్నారు.



ఐకానిక్ అసెంబ్లీ నిర్మాణం కోసం వేసిన పిల్లర్ బాక్స్

# బర్లీ పొగాకు.. రైతుకు ఊరట

**ముగిసిన కసరత్తు.. నేటి నుంచి కొనుగోళ్లు**

- తొలిసారిగా మార్క్‌ఫెడ్ ద్వారా సేకరణకు సిద్ధం
- పర్చూరులో నేడు ప్రారంభించనున్న వ్యవసాయ శాఖ మంత్రి
- బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతుల హర్షం
- చివరి ఆకు వరకు కొనుగోలు చేయాలని వీసీలో కలెక్టర్లకు సీఎం ఆదేశాలు

**కొనుగోళ్లకు ఏడు కేంద్రాలు**

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం లేకున్నా నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లకు ఏడు కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఏఎంసీ పర్చూరు, ఎస్‌డబ్ల్యూసీ చీరాల, బీకే పాలెం(ప్రైవేటు గోడౌన్), సీడబ్ల్యూసీ గుంటూరు, సీడబ్ల్యూసీ పెదకాకాని, ఎస్‌డబ్ల్యూసీ యడ్లపాడు, గుండ్లపల్లిలో పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పర్చూరు ఏఎంసీలో గురువారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కొను గోళ్లను లాంఛనంగా ప్రారంభిస్తారు. ఆ తర్వాత ఇతర కేంద్రాల్లోనూ కొనుగోళ్లను ఒకటి, రెండు రోజుల్లో మొదలు పెట్టనున్నట్లు మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ అధికారులు తెలిపారు.

(నరసరావుపేట రూరల్, గుంటూరు, బాపట్ల, పర్చూరు - ఆంధ్రజ్యోతి)

రెండు నెలల నుంచి కొనుగోళ్లు లేక అల్లాడుతూ ఆందోళనలో ఉన్న బర్లీపొగాకు రైతుకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంది. కొనుగోళ్లు చేస్తే కంపెనీలకు మినహాయింపులు కూడా ఇచ్చింది. సంక్షోభం నుంచి రైతులను ఒడ్డున పడేయడానికి రెండు నెలల్లో ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. అయినా క్షేత్రస్థాయిలో కొనుగో ళ్లు ఆశాజనకంగా లేకపోవడంతో

(మిగతా 8వ పేజీలో)



సీడబ్ల్యూసీ కేంద్రంలో పొగాకుని పరిశీలిస్తున్న జేసీ భార్గవ తేజ

**మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు**

**పెదకాకాని, చుట్టుగుంట కేంద్రాలను పరిశీలించిన జేసీ**

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన పెదకాకాని, చుట్టుగుంట కేంద్రాల్లో నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లను అతి త్వరలో ప్రారంభిస్తామని జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవతేజ చెప్పారు. బుధవారం ఆయన ఈ రెండు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కొనుగోళ్లను మార్క్‌ఫెడ్ ద్వారా ప్రారంభిస్తామన్నారు. దీనికి సంబంధించి నల్ల బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు ఈ-క్రాప్‌లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆ తర్వాత సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి అమ్మకం కోసం సీఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. నమోదైన క్రమం ప్రకారం రైతులకు కొనుగోలు తేదీ, మోతాదు, కొనుగోలు కేంద్రం సమాచారాన్ని వారి సెల్‌ఫోన్లకు పంపించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఆయా తేదీలలో రైతులు కొనుగోలు కేంద్రానికి తమ ఉత్పత్తిని తీసుకొచ్చి విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు హెడ్ బర్లీ పొగాకుకు సంబంధించి సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరు. 08533570144ని సంప్రదించాలని సూచించారు.

## అవగాహన లేక.. ఈ-కేవైసీ కాక

**రెండువేల మందికి 'తల్లికి వందనం' దూరం**



గుంటూరు సిటీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉన్నా 'తల్లికి వందనం' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. అయితే కొందరికి ఈ పథకం దూరమైంది. ఇందుకు కారణం వారికి ఈ-కేవైసీపై సరైన అవగాహన లేకపోవడమే. ఫలితంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు రెండు వేల మందికి పథకం అందలేదు. గుంటూరు జిల్లాలో 603, బాపట్ల జిల్లాలో 557, పల్నాడు జిల్లాలో 903 మంది ఈ-కేవైసీ చేయించుకోలేదని అధికారులు లెక్కలు తేల్చారు. వారి జాబితాలను సచివాలయాల్లో అందుబాటులో ఉంచి ఈ -కేవైసీ వెంటనే చేయించుకోవాలని సమాచారం పంపుతున్నారు. ఈ విషయంపై బుధవారం సచివాలయ సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వ హించిన అధికారులు తక్షణం ఈ-కేవైసీ పూర్తి చేయించాలని ఆదేశాలు జారీ చేశారు.

**తల్లి లేకపోతే తండ్రి..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 978 మంది విద్యార్థులకు తల్లి మరణించటం వల్ల 'తల్లికి వందనం' వర్తించలేదని అధికారులు తేల్చారు. గుంటూరు జిల్లాలో 340 మంది, బాపట్లలో 226 మంది, పల్నాడు జిల్లాలో 412 మంది విద్యార్థులు ఈ పథకానికి దూరమయ్యారు. తండ్రితో ఈ-కేవైసీ పూర్తి చేయించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## 20న మెగా జాబ్ మేళ

మేడికొండూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేడికొండూరు సమీపంలోని ఎన్‌ఆర్‌ఐ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 20న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గుంటూరులో ఆయన జేసీ భార్గవ్‌తేజతో కలిసి బుధవారం జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబ్ మేళాలో సుమారు 25 కంపెనీలు పాల్గొంటున్నాయని, 857 మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ 10వ తరగతి నుంచి బీటెక్ విద్యార్హతలు ఉన్న వారు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. వివరాలకు టోల్ ఫ్రీ 9988853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



జాబ్‌మేళా పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

8 రూ. 3 కోట్లు.. **కమీషన్**

- జగనన్న కాలనీ భూముల వ్యవహారంలో నేతల వాటా
- భూముల కొనుగోలుపై విజిలెన్స్ విచారణ
- ఎకరాకు రూ.5లక్షలు ఇచ్చామంటున్నరైతులు

**సీఆర్డీఏలో జాబ్ మేళా** 8

ఉద్యోగాలు పొందిన 110 మంది అభ్యర్థులు

వ్యవసాయ సిబ్బంది అవినీతి **ఆరోపణలపై విచారణ** 6

- ఒక ఎంపీఈవో సరెండర్, ముగ్గురికి షోకాజ్ నోటీసులు



8

**మహిళల భద్రతలో రాజీ లేని పోరాటం**

- జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్

సజ్జల, కొమ్మినేని వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్‌కు ఫిర్యాదు చేస్తున్న రాజధాని మహిళలు

# ఉపాధ్యాయులు ఎక్కడ?

- బదిలీలతో పల్లెల్లోని బడులు ఖాళీ
- పట్టణ ప్రాంతాలకు తరలిన ఉపాధ్యాయులు
- వెనుకబడిన మండలాలకు వెళ్లేందుకు వెనుకంజ
- మారుమూల మండలాల్లో అనేకం ఏకోపాధ్యాయ పాఠశాలలే..
- పాఠశాలల్లో టీచర్ల కొరతపై విద్యాశాఖకు ఎంఈవోల నివేదిక
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 5000 మందికి స్థానచలం

గుంటూరు(విద్య), జూన్ 18 (ఆంధ్రజ్యోతి): బదిలీలతో ఇక ఉపాధ్యాయులకు కొరత ఉండదు. పాఠశాలల్లో విద్యార్థులకు ఇక ఇబ్బందులు ఉండవు. అన్ని పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు సంపూర్ణంగా ఉంటారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం.. అని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. అవాంతరాలు.. ఆందోళనలతో ఎట్టకేలకు గతవారంలో ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేశారు. సోమవారం నుంచి పాఠశాలల్లో ఆయా ఉపాధ్యాయులు చేరుతారు.. బోధనకు ఇబ్బందులు ఉండవని విద్యాశాఖ అధికారులు తెలిపారు. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. బదిలీలతో పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మారుమూల మండలాల్లోని అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకుండా పోయారు. అసలే ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు పడుతున్న ఆయా పాఠశాలలు బదిలీల కారణంగా మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోనున్నాయి. బాపట్ల, పల్నాడు జిల్లాలో అనేక మండలాల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీల్లో దాదాపు 5000 మందికిపైగా ఉపాధ్యాయులకు స్థానచలం కలిగింది వీరిలో అత్యధికమంది పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని వివిధ మండలాల నుంచి ఉమ్మడి జిల్లా కేంద్రమైన గుంటూరు, ఆ సమీప పట్టణ ప్రాంతాలకు బదిలీ చేసుకున్నారు. ప్రధానంగా పల్నాడులో వెనకబడిన ప్రాంతాలైన బొల్లాపల్లి, వెల్దుర్తి, ఈపూరు, దాచేపల్లి, మాచవరం, వినుకొండ రూరల్ తదితర మండలాల నుంచి ఎక్కువ మంది ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాలకు బదిలీ

(మిగతా 8వ పేజీలో)



పల్నాడులోని ఓ పాఠశాలలో ఒకే టీచర్ బోధన

**పులిచింతల సమాచారం**

అచ్చంపేట, జూన్ 18(ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 20.91 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. లీకుల ద్వారా మూడు వందల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

## 55,658 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 56,758 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 55,658 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,690 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర | వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|---|---|---|
| **నాన్ ఏసీ కామన్ వెరైటీ** | | | ఆర్మూరు | 9800 | 11400 |
| 334 | 9500 | 13000 | **ఏసీ కామన్ వెరైటీ** | | |
| నెంబరు. 5 | 10000 | 13200 | 334 | 9800 | 13500 |
| 273 | 10000 | 12400 | నెంబరు. 5 | 10000 | 13300 |
| 341 | 10000 | 13500 | 273 | --- | --- |
| 4884 | --- | --- | 341 | 10000 | 13700 |
| సూపర్ 10 | --- | --- | సూపర్ 10 | 10000 | 12400 |
| **నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ** | | | **ఏసీ స్పెషల్ వెరైటీ** | | |
| తేజ | 10000 | 14000 | తేజ | 10000 | 14300 |
| షార్క్-1 | --- | --- | బ్యాడిగి | 10000 | 13300 |
| బ్యాడిగి | 10000 | 13000 | దేవనూరు డీలక్స్ | 10000 | 13500 |
| దేవనూరు డీలక్స్ | 10000 | 13000 | తాలుకాయలు | 4500 | 7000 |



# వ్యవసాయ సిబ్బంది అవినీతి ఆరోపణలపై విచారణ

❖ ఒక ఎంపీఈవో సరెండర్, ముగ్గురికి షోకాజ్ నోటీసులు ❖ ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన


శావల్యాపురంలో సిబ్బందిని విచారిస్తున్న ఏడీఏ రవిబాబు

శావల్యాపురం,జూన్18(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకానికి ఈకేవైసీ చేసినందుకు రైతుసేవాకేంద్రాల్లోని సిబ్బంది రైతుల వద్ద నగదు వసూలు చేశారని ఆంధ్రజ్యోతి దినపత్రికలో బుధవారం ప్రచురించిన ఈకేవైసీకి..రూ.500 అన్న కథనానికి స్పందించిన జిల్లా వ్యవసాయశాఖాధికారి ఆదేశాలతో వినుకొండ ఏడీఏ బోయపాటి రవిబాబు శావల్యాపురం రైతుసేవాకేంద్రంలో ఫిర్యాదుదారులను విచారించారు. వెలమావారిపాలెం రైతులు వేల్పూరు-2 ఎంపీఈవో హరిబాబు నగదు వసూలు చేశాడని చెప్పడంతో స్పందించిన ఏడీఏ రవిబాబు ఎంపీఈవో హరిబాబును జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయానికి సరెండర్ చేశారు. కారుమంచి వీహెచ్ఏకి, కొత్తలూరు, పోట్లూరు ఎంపీఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఏడీఏ రవిబాబు మాట్లాడుతూ రైతుల వద్ద నగదు వసూలు చేసినట్లుగా సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, వాటిని డీఏవోకి పంపి ఆయన ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకొంటామని తెలిపారు. వేల్పూరు ఎంపీఈవోపై గతంలో కూడా తమకు ఫిర్యాదులువచ్చా యని, విచారణలో రుజువు కావడంతో సరెండర్ చేశామన్నారు. విచారణ జరుగుతున్న సమయంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి విధి నిర్వహణలో ఇటువంటి ఆరోపణలు రావడం సహజమని, సిబ్బంది ఎవ్వరూ దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించడం గమనార్హం. మతుకుమల్లి రైతుసేవా కేంద్రం గత కొంతకాలంగా మూసి వీఏఏ సచివాలయంలో విధులు నిర్వహిస్తుందన్న ఆరోపణలపై ఏడీఏ స్పందించలేదు. ఏడీఏతో పాటు ఇన్‌చార్జి ఎంఏవో రామినేని రామారావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

## తమిళనాడు యువకుడి సైకిల్ యాత్ర
## నేపాల్, బంగ్లాదేశ్ యాత్ర పూర్తి



పిడుగురాళ్లలో పర్యావరణ ప్రేమికుడు ముత్తా సెల్వన్‌ను అభినందిస్తున్న కూటమి నేతలు

పిడుగురాళ్ల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరుకు చెందిన ముత్తా సెల్వన్ ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా సైకిల్ యాత్ర చేపట్టి బుధవారం పిడుగురాళ్లకు చేరుకున్న సెల్వన్‌ను ఆంధ్రజ్యోతి పలకరించింది. ఈ సందర్భంగా సెల్వన్ మాట్లాడుతూ 2021 డిసెంబరు 21న తమిళనాడులో సైకిల్‌యాత్రగా బయలుదేరి ఇప్పటికి నేపాల్, బంగ్లాదేశ్‌లో సైకిల్ యాత్ర పూర్తయి ఇండియాలో ఇప్పటికి 28వ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుండా వెళ్తున్నానని సెల్వన్ వివరించాడు. ఇప్పటికి 38,781 కిలోమీటర్లు సైకిల్ యాత్ర ద్వారా ప్రయాణిస్తూ దారిపొడవున గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు పర్యావరణం, మొక్కల పెంపకంపై ఆవశ్య కతను వివరిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు నడుం బిగిస్తే బావితరాల వారు ఆరోగ్యంగా వుంటారన్న లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టినట్లు సెల్వన్ వివరించాడు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద సెల్వన్‌ను పాండురంగ శ్రీను, డాక్టర్ వున్నం నాగమల్లిఖార్జునరావు, వడ్డవల్లి సాంబశివరావు, పణితి రవి, పిల్లి చెన్నారావు, జొన్నలగడ్డ శ్రీను, ఏఎంసి చైర్మన్ వీరస్వామి, కామిశెట్టి రమేష్, నెకరికంటి శివ, వర్ల రత్నం, వడ్లమూడి వెంకయ్య, రమేష్, తదితరులు అభినందించారు.

## చివరి దశకు టెయిల్‌పాండ్
## విద్యుత్ ప్రాజెక్టు మరమ్మతులు : ఎస్ఈ


టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో జరుగుతున్న మరమ్మతులు

రెంటచింతల,జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో చేపట్టిన మరమ్మతు పనులు చివరి దశకు చేరినట్లు ఎస్ఈ కే వెంకటరమణ చెప్పారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు టర్బయిన్ల పని తీరును పరిశీలించామన్నారు. అలాగే 20 రేడి యల్ క్రస్ట్ గేట్ల పనితీరును పరిశీలించే నిమిత్తం ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి 78 ఎంయూల విద్యుత్ తయారు చేయాలనేది లక్ష్యం కాగా 92.4279 ఎంయూల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి టార్గెట్‌ను అధిగమించామన్నారు.. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 7 టీఎంసీలకు గాను 6.990 టీఎంసీల నీరుందన్నారు. ఈయన వెంట ఈఈ సుబ్రహ్మణ్యం,నాగరాజు, సుబ్బారావు తదితరులున్నారు.

## జగన్ ప్రతి అడుగు
## కుట్ర రాజకీయాల్లో భాగమే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జగన్ వేస్తున్న ప్రతి అడుగు కుట్ర రాజకీయాల్లో భాగమేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్‌పై ఉన్న వెర్రి అభిమానంతో రెంటపాళ్లకు చెందిన నాగమల్లేశ్వరావు అప్పులుచేసి గత ఎన్నికల వేళ వైసీపీ గెలుపుపై భారీస్థాయిలో పందేలు కాసాడని వివరించారు. ఫలితాలు వెలువడ్డాక వైసీపీ ఓటమిని చూసి తట్టుకోలేక, అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. ప్రజల నాడిని పసిగట్టలేని జగన్ పిచ్చి ఆలోచనలకు అన్యాయంగా నాగమల్లేశ్వరరావు బలైపోయాడని, గత ఏడాది జూన్ 9న నాగమల్లేశ్వరరావు చనిపోతే, జగన్‌కు ఇప్పుడు ఆయన కుటుంబాన్ని పరామర్శించాలనే ఆలోచన రావడం సిగ్గుచేటని విమర్శించారు.

## మహిళా బిల్లులో
## ఓబీసీ మహిళల సబ్ కోటా తేల్చాలి

● కేసన శంకరరావు

గుంటూరు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్- కోటా ఎంతో కేంద్ర ప్రభుత్వం ముందే తేల్చాలంటూ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు బుధవారం ఒక ప్రకట నలో డిమాండ్ చేశారు. 2023లో 128వ రాజ్యాంగ సవరణ చేసి, 33 శాతం చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చేలా కేంద్రం చట్టం చేయడం సంతోషదాయకమేనన్నారు. కానీ భారతీయ సమాజంలో ఎస్సీఎస్టీ మహిళల వలే, ఓబీసీ మహిళలు కూడా పెత్తందారీ వర్గాల మహిళలతో ఏమాత్రం చట్ట సభల ఎన్నికలలో పోటీ పడలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న మహిళా రిజర్వేషన్ చట్టాన్ని యథాతథంగా అమలు జరిపితే, ఆధిపత్య వర్గాల మహిళలతోనే పార్లమెంటు నూరుశాతం నిండిపోతుందన్నారు. 2027 డిసెంబరు చివరికల్లా జనగణనతో పాటు సమగ్ర కులగణన కూడా పూర్తవుతు న్నందున, ఆపై దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల శాసనసభల నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. 2029 ఎన్నికలలో మహిళా రిజర్వేషన్లు అమలయ్యే లోపే, చట్టసభలలో మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని సవరించి, ఓబీసీ మహిళకు సబ్-కోటా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ బిల్లుల
## బకాయిలపై ఫోకస్...

● వైసీపీ హయాంలో భారీగా బకాయిలు
● మాజీ ఎమ్మెల్యే మద్దాళిగిరికి ఫారం బీ నోటీసులు

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖకు బకాయిలు గుదిబండలా మారాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బకాయిలు కాస్త రెట్టింపవటం సీపీడీసీఎల్ సంస్థను మరింత నష్టాల్లోకి తీసుకెళ తోంది. దాంతో ఇటీవల ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ ఆవుల మురళీకృష్ణయాదవ్‌లు జిల్లాల పర్యటనలో భాగంగా ఇటీవల గుంటూరులో పర్యటించారు. అధికారులతో అంతర్గత సమావేశం నిర్వహించిన వారు బకాయిలపై మరింత దృష్టి పెట్టాలని స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో గుంటూరు సర్కిల్ అధికారులు బకాయిలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆయా బిల్లుల చెల్లింపులో తీవ్ర నిర్లక్ష్యం చూపటంతోనే బిల్లులు రూ.వందల కోట్లకు చేరుకున్నాయని విద్యుత్‌శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క గుంటూరు సర్కిల్ పరిధిలో చూస్తే రూ.కోట్లలో బకాయిల రూపంలో గుదిబండగా మారాయి. భారీగా పేరుకుపోయిన బకాయిలు డిస్కంపై పెను భారంగా మారింది. ఇప్పటికే నష్టాలతో కొట్టుమిట్టాడుతోన్న సీపీడీసీఎల్‌కు కేవలం ఎల్‌టీ (లో టెన్షన్) కేటగిరీ లో మాత్రమే కోట్లు బకాయిలు పేరుకుపోగా హెచ్‌టీ (హై టెన్షన్) అదనంగా బకాయిలున్నట్లు సమాచారం.

మాజీ ఎమ్మెల్యే మద్దాళిగిరికి చెందిన స్పిన్నింగ్ మిల్స్‌కు బకాయిలు రూ.42 కోట్లకు పైనే పేరుకుపోవటం ఇటీవల సంచలనంగా మారింది. తెనాలి డివిజన్ పరిధిలోనున్న ఈ స్పిన్నింగ్ మిల్స్‌కు సంబంధించి బకాయిలు రాబట్టేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే గిరికి ఫారం బీ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. కాగా తెనాలి డివిజన్‌లలోనున్న వేరొకరికి చెందిన స్పిన్నింగ్ మిల్లుకు కూడా రూ.9 కోట్లకు పైనే బకాయిలుండటంపై నోటీసులు జారీ చేసి ఇటీవల విద్యుత్ సరఫరా కూడా నిలిపివేసినట్లు ఆ శాఖా వర్గాలు తెలిపాయి.

## పల్నాడులో జగన్ యాత్ర.. జనానికి మరణయాత్ర

- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో జగన్ మరలా అధికారంలోకి వస్తారని చెప్పి బెట్టింగులు పెట్టి నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శ పేరుతో యాత్ర నిర్వహించటం పల్నాడులో జనానికి మరణయాత్రగా వుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బుధవారం ప్రకటనలో ఎద్దేవా చేశారు. రోడ్ షోల పేరుతో అరాచకానికి, విధ్వంసానికి సత్తెనపల్లి నియోజకవర్గంలో జగన్ యాత్రే నిదర్శనమన్నారు. పరామర్శల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ పోలీసులు ఇచ్చిన అనుమతులను దుర్వినియోగం చేసి రోడ్‌షోల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని యరపతినేని ప్రశ్నించారు. రెంటపాళ్ల పర్యటనలో ఏటుకూరు బైపాస్ వద్ద హైవేపై నడుచుకుంటూ వెళ్తున్న సింగయ్య అనే వృద్ధుడిని జగన్ కాన్వాయ్ వాహనం వేగంగా ఢీకొట్టడం వల్ల వృద్ధుడు రోడ్డుపక్కన పడిపోయినా పట్టించుకోకుండా అక్కడ వదేసి వెళ్లిపోయారని, ఆ తరువాత ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ఐదులాంతర్ల సెంటర్‌లో కూడా వైసీపీ నేతల రోడ్‌షో, బైకుల బీభత్సం, వెకిలి చేష్టలకు ఓ వ్యక్తి మృతి చెందినప్పటికీ పార్టీ నేతలు ఎవరూ పరామర్శించకుండానే వెళ్లిపోవడాన్ని పల్నాడు ప్రజలు జగన్ యాత్రను జనం మరణయాత్రగా భావిస్తున్నారన్నారు. రోజుకొక వైసీపీ నాయకుడు లిక్కర్ మాఫియా కేసుల్లో అరెస్టు అవుతున్నారని, ల్యాండ్ మాఫియా మరికొన్ని కేసుల్లోనూ అరెస్టు అయి జైలుకు వెళ్తుంటే ఆ విషయాన్ని డైవర్ట్ చేసేందుకే జగన్ పరామర్శల పేరుతో యాత్ర చేపట్టాడన్నారు. పోలీసులు చెప్పినా వినకుండా జగన్ భద్రతా చర్యలను పూర్తిగా గాలికొదిలేసి విచక్షణ మరిచి ఇద్దరు ప్రాణాలను బలిగొన్నందుకు జగన్‌పై కేసులు పెట్టి కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

## ఎస్ఆర్ఎం మహిళా రన్నర్లకు స్వర్ణ పతకాలు


ఆర్ స్వాతి, కే రంజిత, ఎం శిరీష

మంగళగిరి సిటీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఏపీ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మహిళా రన్నర్లు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. 400, 200 మీటర్ల పరుగు పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి మొత్తం నాలుగు పతకాలను దక్కించుకున్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించిన కుంజా రంజిత 400 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, మరో అథ్లెట్ రొంగాలి స్వాతి 200, 400 మీటర్ల పోటీల్లో స్వర్ణం, రజత పతకాలు, ముక్త శిరీష 400 మీటర్ల పోటీలో కాంస్య పతకం సాధించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ రన్నర్లు వరుసగా నాలుగు పతకాలను సాధించడం విశేషం. పతకాలు సాధించిన రజిత, స్వాతి, శిరీషలను యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పీ సత్యనారాయణ అభినందించారు.

## కోదాడ నుంచి దాచేపల్లికి తెలంగాణ బస్సులు

ప్రారంభించిన ఆర్టీసీ అధికారులు



కోదాడ నుంచి దాచేపల్లికి బస్సు ప్రయాణిస్తున్న ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు

దాచేపల్లి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఆర్టీసీకి చెందిన బస్సులు కోదాడ నుంచి దాచేపల్లి నుంచి పిడుగురాళ్ళ వరకు రాకపోకలు నిర్వహించేందుకు బుధవారం ప్రారంభించారు. కోదాడ, హుజూర్‌నగర్, మటంపల్లి మీదుగా దాచేపల్లికి చేరుకొని పిడుగు రాళ్ళ వరకు బస్సు సర్వీసులను కొనసాగిస్తారు. ఎంతో కాలం నుంచి ఈ ప్రాంతం నుంచి ఎదురు చూస్తున్న పల్నాడు ప్రాంత ప్రజలకు కోదాడకు రాకపోకలకు అనుకూలంగా ఉంటుంది. ఇక్కడి నుంచి రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరు గాంచిన కోదాడ పశువుల సంతకు, అదేవిధంగా శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి దేవస్థాన మైన పెనుగంచిప్రోలు, వేదాద్రి వంటి పుణ్య క్షేత్రాలకు రాకపోకలకు పల్నాడు ప్రాంత ప్రజలకు అనుకూలంగా ఉంటుంది. తెలంగాణ ఆర్టీసీ ఇప్పటికే దాచేపల్లి నుంచి మిర్యాలగూడకు సర్వీసు లు నడుపుతూ ప్రజలకు సేవలు అందిస్తుంది. ఇప్పుడు కోదాడ నుంచి కూడా నడపటం పట్ల ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నెక్ సూచించిన కోడిగుడ్ల ధర**

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

## విత్తనాల తనిఖీకి
## ఎనిమిది బృందాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గుంటూరు సిటీ, జూన్ 18( ఆంధ్ర జ్యోతి): గుంటూరు జిల్లాలో నకిలీ విత్తనా లను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ స న్నద్ధం అయ్యింది.'విత్తనాల విపణిలో జిల్లాకు నకిలీ మరకలు' అనే శీర్షికతో ఈ నెల 14వ తేదీన 'ఆంధ్రజ్యోతి' జిల్లా సంచికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి ఈ చర్యలు చేపట్టారు. జిల్లాలో ఉన్న విత్తనాల కంపెనీలు, షాపులు తనిఖీ చేసేందుకు ఏడీఏ, ఏఓలతో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేస్తూ జిల్లా వ్యవసాయ అధికారి యూ నరసింహారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బృందాలు గురువారం, శుక్రవా రం జిల్లాలో విస్తృతంగా పర్యటించి తనిఖీలు చేపడతారు.

**బ్రాయిలర్ ధరలు**

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ (కిలో) | 101, 109, 120 |
| చికెన్ విత్ స్కిన్(కిలో) | 194.00 |
| చికెన్ స్కిన్ లెస్(కిలో) | 204.00 |

## రైల్వే ట్రాక్ మరమ్మతులు

తెనాలి అర్బన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : అంగలకుదురు-కొపల్లె మార్గంలో రైల్వే ట్రాక్ మరమ్మతులు కారణంగా రెండు రోజుల పాటు ట్రా ఫిక్ నిలిపి వేస్తున్న ట్లు రైల్వే అధికారులు తెలిపారు. 228 రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు వద్ద మరమ్మతుల కారణంగా గేటు 19వ తేదీ కూడా మూసి వేసి ఉంటుందని ప్రయాణికులు ఆ మార్గంలో ప్రయాణించ రాదని కోరారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ రవీంద్ర, ఎమ్మెల్యే నసీర్

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

● నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర

గుంటూరు కార్పొరేషన్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు టెండర్ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పను లు పూర్తి చేయాలని గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.85.08 లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహించడానికి శంకుస్థాపన చేసినట్లు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం నియోజకవర్గంలోని 57, 1, 3వ డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేయుటకు ఎమ్మెల్యే నసీర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

మేయర్ రవీంద్ర మాట్లాడుతూ గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు పలు అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. గుంటూరు నగరంతో పాటు నగరంలో విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో అభివృద్ధి పనులు వేగంగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాక తూర్పు నియోజకవర్గంలోని శివారుకాలనీలలో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నూతనంగా డ్రెయిన్లు, రోడ్లు నిర్మించుటకు శంకుస్థాపనలు చేశామన్నారు. అలాగే గుంటూరు నగరం రాజధాని అమరావతి పరిధిలో ఉన్నందున భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఈఈ సుందర్రామిరెడ్డి, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సిబ్బంది, సహచర ఉపాధ్యాయులు

## విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తాం

● పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులు

గుంటూరు (విద్య) జూలై 18 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థుల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తామని ఏటి అగ్రహారంలోని ఎస్‌కేబీఎం స్కూల్‌కు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులను మంగళవారం పాఠశాలలో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులు (ప్రధానోపాధ్యాయులు) షేక్ ఖాజావలి, స్కూల్ అసిస్టెంట్ (గణితం) కే.జవహర్‌బాబు, డీ.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావులు, స్కూల్ అసిస్టెంట్ (హిందీ) షేక్ జకియా భాను, ఎం.లక్ష్మీ తదితరులు మాట్లాడారు. 10వ తరగతిలో అధిక ఉత్తీర్ణత శాతం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని, ఈ సన్మాన కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు బొనిగల హైమారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఎం ఝాన్సీ లక్ష్మి, ఉపాధ్యాయులు ఏఎం ప్రసన్న జ్యోతి, ఏ ఇందిరా, ఎం శివన్నారాయణ, జే సాయి మల్లికార్జున, ఎంపీ సుబ్బారావు ఎస్ ప్రేమ్‌సాగర్, టీ రవి, డీ తిరుపతిరెడ్డి, కే మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

## తెగిపడిన చేతిని.. తిరిగి అతికించారు!


కోలుకుంటున్న బాలికతో డాక్టర్ బిందేష్

గుంటూరు మెడికల్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రమాదంలో మోచేతి వరకు తెగిన చేతిని తిరిగి అతికించిన వైద్యులు బాలికకు స్వాంతన చేకూర్చారు. కొత్తపేటలోని విశ్వ భారతీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో హ్యాండ్, మైక్రోసర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ డీ బిందేష్ కేసు వివరాలను తెలిపారు. బిహార్‌కు చెందిన నేహ (14) కుటుంబంతో సహా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల క్వారీల్లో పని చేస్తోంది. ఈ నెల మూడో తేదీన ప్రమాదవశాత్తు ఎడమ చేయి కన్వేయర్ బెల్ట్‌లో పడి మోచేతి వరకు తెగిపోయింది. కుటుంబీకులు తెగిన చేతిని ప్లాస్టిక్ కవర్‌లో ఐస్ ప్యాక్ చేసి వెంటనే బాధితురాలిని చికిత్స కోసం గుంటూరులోని విశ్వభారతి ఆసుపత్రికి తెచ్చారు. డాక్టర్ బిందేష్ బాలిక పరిస్థితిని గమనించి వెంటనే మైక్రో వ్యాస్క్యులర్ సర్జరీ చేశారు. తెగిన చేతికి రక్తప్రసరణను పునరుద్ధరించారు. దీంతో బాలిక కోలుకుంది. చేతి కదలికలు కూడా మొదలయ్యాయి. ఈ సందర్భంగా డాక్టర్ బిందేష్ మాట్లాడుతూ ప్రమాదాల్లో చేయి, కాలు తెగిన వారు ఆ అవయవాలను ఐస్ ప్యాక్ చేసి మొదటి 6-12 గంటల్లోపు ఆస్పత్రికి వస్తే తిరిగి ఆ శరీర భాగాలను అతికించవచ్చని తెలిపారు. గతంలో నలుగురు బాధితులకు ఈ విధంగా తెగిన చేతిని అతికించినట్లు ఆయన తెలిపారు. ఎక్కువగా పేద వర్గాల వారే ఈ తరహా ప్రమాదాలకు గురౌతున్నారని, ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో ఇంప్లాంటేషన్ చికిత్సలను చేరిస్తే పేదలకు ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

## ఉద్యోగుల నివాస భవనాలకు నిధులు మంజూరు

● బీజేపీ నేత వల్లూరి జయప్రకాష్ హర్షం

గుంటూరు(తూర్పు), జూన్ 18(ఆంధ్రజ్యోతి): అమరావతిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాలకు నిధులు మంజూరు చేయడం పై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్ నారాయణ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక చంద్రమౌళినగర్‌లో బీజేపీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్ట్ కింద నివాస భవనాల కోసం రూ. 1,329 కోట్లు, కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ భవనం నిర్మాణానికి రూ.1,458 కోట్లు మొత్తం రూ.2,787 కోట్లను కేంద్రం మంజూరు చేసిం దని చెప్పారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టబోతుంద ని అన్నారు. దీంతో పాటు అమరావతిలో జరుగుతున్న 50 పైగా కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమరావతికి అన్ని విధాలుగా సహకరిస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రికి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్‌కు చెందిన పోతురాజు జయశ్రీ (76) అనే మహిళ అగ్నిప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. మల్లారెడ్డి నగర్‌కి చెందిన పోతురాజు జయశ్రీ అనే వృద్ధురాలు మంగళవారం ఉదయం కాఫీ పెట్టుకుంటుంది. ఆ సమయంలో కబోర్డ్‌లో ఉన్న కాఫీ పౌడర్ తీసుకునే క్రమంలో ఆమె చీరకు నిప్పంటుకొని ఆమె 80 శాతం వరకు కాలిపోయింది. వెంటనే భర్త ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం వేకువ జామున కన్నుమూసింది. ఈ మేరకు చెన్నైలో ఉంటున్న ఆమె కుమారుడు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 24 గంటలు అందుబాటులో జాతీయ మహిళ కమిషన్

● ఎన్‌సీఎఫ్‌డబ్ల్యూ సభ్యురాలు అర్చన మజుందార్

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి ఎప్పుడైనా 24గంటలు హెల్ప్ లైన్/మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జాతీయ మహిళ కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ తెలిపారు. బుధవారం సాయంత్రం కలక్టరేట్‌లోని శంకరన్ హాల్లో ఆమె రాష్ట్ర మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయ పాటి శైలజ, జేసి ఏ భార్గవ్ తేజ, ఎస్పీ సతీష్‌కుమార్, డీఆర్‌వో ఎస్ ఎస్‌కే ఖాజావలితో కలిసి మెప్మాకు చెందిన స్వయం సహాయక సం ఘాల సభ్యులు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చన మజుందార్ మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక అంశాలు కాపాడటానికి మహిళ కమిషన్ ఉందన్నారు. మహిళలు తమ హక్కులను కాపాడుకోవడానికి జాతీయ మహిళా కమిషన్‌కు హెల్ప్ లైన్, మెయిల్, మొబైల్ ఫోన్ ద్వారా తెలి యజేయవచ్చన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళ, మిషన్ శక్తి అసిస్టెంట్ డైరెక్టర్ కేపీఎల్‌ఆర్ కుమారి, పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మి, పీడీ మెప్మా విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి మయూరి, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి జ్ఞాన ప్రసూన, సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, ఆర్‌డీవో శ్రీనివాసరావు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న జాతీయ మహిళ కమిషన్ సభ్యురాలు అర్చన మజుందార్

### తప్పులు పునరావృతం కాకుండా చూసుకోండి

తప్పులు పనరావృతం కాకుండా మంచిగా జీవించాలని జిల్లా జైలులో ఉన్న మహిళా ఖైదీలకు జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు అర్చనా మజుందార్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ సూచించారు. ఈ మేరకు బుధవారం ఇతర కమిటీ సభ్యులతో కలిసి ఆమె జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా ఖైదీల నివాస విభాగం, వంటశాల, రేషన్ గోదాం, ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు.


సదస్సులో మాట్లాడుతున్న జే సీ భార్గవ్‌తేజ, జిల్లా వ్యవసాయ అధికారి తదితరులు

## రైతులకు వచ్చే ఏడాది మరిన్ని సబ్సిడీ యంత్రాలు

● జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ

గుంటూరు సిటీ, జూన్ 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతులకు వచ్చే ఏడాది మరిన్ని సబ్సిడీ యంత్రాలు అందజేసి వారికి మరింత వెన్ను దన్నుగా నిలిచే ఆలోచనలో ప్రభుత్వం ఉందని జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ అన్నారు. బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన వ్యవసాయ యంత్రాల విజయోత్సవ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా వ్యవసాయ అధికారి యూ నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు రూ.2.29 కోట్ల సబ్సిడీతో యంత్రాలు పంపిణీ చేశారన్నారు. రైతుసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసిన వెంటనే యంత్రాలను ఆగ్రోస్ ద్వారా రైతులకు అందచేశామని అన్నారు. ఆగ్రోస్ జిల్లా మేనేజరు నాగమురళి, ఏడీఏ తోటకూర శ్రీనివాసరావు, ఏవోలు సునీల్, గౌతమ్ ప్రసన్న, బుల్ల కిషోర్, అరుణ, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై పొందిన రైతులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లతోనే కేసుల సత్వర పరిష్కారం

● గుంటూరు ఐదో అడిషనల్ సివిల్ కోర్టు జడ్జి లత

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్‌లతోనే కేసుల సత్వర పరిష్కారం జరుగుతుందని గుంటూరు ఐదో అడిషనల్ సివిల్ కోర్టు జడ్జి కోలార్ లత తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని ఐదో అడిషినల్ సివిల్ జడ్జి కోర్టులో వచ్చే నెల 5న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై చర్చించేందుకు గాను గురువారం సాయంత్రం 4గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సమావే శానికి న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, ఇరు వర్గాల కక్షిదారులు హాజరై సివిల్, క్రిమి నల్ కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్‌లు కూడా జరుగుతున్నాయని జడ్జి తెలిపారు. న్యాయవాదులు, కక్షిదారులు, ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని కేసులు త్వరగా పరిష్కరించుకోవాలని ఆమె తెలియజేశారు.


జాతీయ మహిళ కమిషన్ సభ్యురాలిని అర్చన మజుందార్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమైన కలెక్టర్, ఎస్పీ

## ఎన్‌సీఎఫ్‌డబ్ల్యూ మెంబర్‌తో కలెక్టర్, ఎస్పీ భేటీ

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా పర్యటనకు వచ్చిన జాతీయ మహిళ కమిషన్ (ఎన్‌సీఎఫ్‌డబ్ల్యూ) సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్‌తో కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుధవారం స్థానిక రోడ్లు, భవనాల అతిథిగృహంలో కలెక్టర్, ఎస్పీలతో పాటు రాష్ట్ర మహిళ కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కూడా ఈ భేటీలో ఉన్నారు. అంతకుముందు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి పుష్పగుచ్ఛం అందజేసి అర్చన మజుందార్‌కు స్వాగతం పలికారు.

## జగన్ పర్యటనలో రోడ్డు ప్రమాదంపై ఫిర్యాదు

గుంటూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని మృతి చెందిన ఘటనపై నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో మృతుడి భార్య లూర్దు మేరీ ఫిర్యాదు చేసింది.

## సింగయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

గుంటూరు(తూర్పు), జూన్ 18(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కాన్వాయ్ ఢీకొట్టి మృతి చెందిన గుంటూరు, రూరల్ మండలం వెంగాళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య కుటుంబానికి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అండగా నిలబడ్డారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.50 వేల ఆర్థిక సాయా న్ని ప్రకటించారు. జీజీహెచ్‌లో మృతుడి భార్యకు నియోజకవర్గ కూటమి నాయకులు ఆ సాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేరని ఆయన రాగానే కుటుంబాన్ని నేరుగా పరామర్శించి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పైపులైన్ల మరమ్మతు పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సింగయ్యను అకారణంగా వైసీపీ నాయకులు చం పేశారని మండిపడ్డారు. ఆ పిల్లల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సింగయ్య మృతిపై స్పందించ కపోవడం జగన్ నైజానికి నిదర్శమని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, బుర్రు లీలాకృష్ణ, కల్లూరి అవినాష్ పాల్గొన్నారు.


సింగయ్య కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ కూటమి నాయకులు

## నలోపాఖ్యానంపై ఆధ్యాత్మిక ప్రవచనం


ప్రవచనం చేస్తున్న గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి

గుంటూరు(తూర్పు), జూన్ 18(ఆంధ్రజ్యోతి) : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై బుధవారం మహాభారతంలోని అరణ్యపర్వంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మికవేత్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి ప్రవచిస్తూ నలుడిని ఆవహించిన కలి పురుషుడు కర్కోటకుడి విషాన్ని కక్కుతూ నలుడి శరీరం నుంచి బయటకు వచ్చి అతడికి నమస్కరించి వెళ్లిపోయాడన్నారు.

## ఆటో రంగాన్ని ఆదుకోవాలి : జంగాల

గుంటూరు(తూర్పు), జూన్ 18(ఆంధ్రజ్యోతి): తీవ్ర సంక్షోభంలో ఉన్న ఆటో రంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. గుంటూరు. రైల్వేస్టేషన్ పశ్చిమ వైపు న ఏర్పాటు చేసిన నూతన ఆటోస్టాండ్ యూనియన్ ప్రథమ మహా సభ బుధవారం స్థానిక కొత్తపేట మల్లయ్యలింగం భవనంలో యూనియన్ నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్టాండ్ అధ్యక్షుడిగా శివగౌడ్, కార్యదర్శిగా శివకృష్ణతో పాటు 11మందితో కూడిన నూతన కమిటీని ఎనుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్షుడు కే.రాంప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎండీ బాబార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జంగాల అజయ్‌కుమార్, పాల్గొన్న సీపీఐ నాయకులు

# బస్టాండ్ ఆవరణలో అడ్డగోలుగా పార్కింగ్

● ద్విచక్ర వాహనాలూ రాకపోకలు

● యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

గుంటూరు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ బస్టాండ్ ఆవరణలో నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా సాగుతోంది. అడ్డు చెప్పే వారే లేకపోవటంతో అడ్డగోలుగా వాహనాలు నిలుపుతున్నారు. బస్టాండ్ ఆవరణలో ప్రైవేటు వాహనాలు రాకపోకలు పూర్తిగా నిషేధం. అయినప్పటికీ బస్టాండ్ ఆవరణలో ఆటువంటి నిబంధనలు పాటించే వారు లేరు. బయటి వ్యక్తులు కొందరైతే, సంస్థ సిబ్బంది కూడా ద్విచక్రవాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. బస్టాండ్ ఆవరణ లోనూ యథేచ్ఛగా ద్విచక్రవాహనాలతో రాకపోకలు సాగించటం కూడా ఆందోళన కలిగిస్తోంది. అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనధికార పార్కింగ్‌లు పెరిగిపోతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఇక గతంలోనూ బస్టాండ్ ఆవరణలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా లేకపోలేదు. అనధికార పార్కింగ్‌లతో పాటు ప్రైవేటు వాహనాలను బస్టాండ్ ఆవరణలోకి రాకపోకలు సాగించకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.


పార్కు చేసిన ద్విచక్ర వాహనం →


బస్టాండ్‌లో అనధికార పార్కింగ్


బస్టాండ్ ఆవరణలో నిలిపిన ద్విచక్ర వాహనాలు

## పరామర్శ పేరుతో అలజడి సృష్టించాలని జగన్ పర్యటన

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

గుంటూరు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): బెట్టింగులు పెట్టి నష్టపోయి పరాయి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించడం పేరుతో అలజడి సృష్టించాలనే జగన్ పర్యటనకు వచ్చారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన మూలంగా చనిపోయిన రెంటపాళ్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తను పరామర్శించడానికి జగన్‌రెడ్డికి సంవత్సరం పట్టిందని అన్నారు. కేవలం కూటమి ప్రభుత్వం మీద బురద జల్లేందుకే జగన్‌రెడ్డి పరామర్శల పేరుతో పర్యటనలు చేస్తున్నాడన్నారు. జగన్‌రెడ్డి పర్యటనలో కొంతమంది అల్లరిమూకను వెంటబెట్టుకొని హల్‌చల్ చేయడం, సమాజంలో అలజడులు సృష్టించడం, సామాన్య ప్రజలను ఉసిగొల్పడం వంటివి చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాడన్నారు.

నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర(నాని) మాట్లాడుతూ 2024లో చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శ యాత్ర పేరుతో జగన్‌రెడ్డి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాడన్నారు. శవం కనిపిస్తేగానీ బయటకు రాని నేత శవాల గుట్టల మీద నడుచుకుంటూ, హింసా రాజకీయాలు చేయడానికి పూనుకున్నాడని విరుచుకుపడ్డారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పర్యటన రాజకీయ కుట్రలో భాగంగానే చేస్తున్నాడన్నారు. అంబటి రాంబాబు తనస్థాయిని మరచి ఆంబోతులాగా పోలీసులపై విరుచుకుపడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ దాసరి రాజమాష్టారు, తెలుగుయువత నాయకుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు (మల్లి) మాట్లాడగా, కంచర్ల శివరామయ్య, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జాగర్లమూడి శ్రీనివాసరావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, చిత్రంలో మేయర్ నాని, ఎమ్మెల్యే నసీర్

## ప్రజల మీద జగన్‌రెడ్డి అండ్ కో దండయాత్ర

● ఎమ్మెల్యే గళ్లా మాధవి


విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): జగన్‌రెడ్డి అండ్ కో పర్యటనల పేరుతో ప్రజల మీద దాడులు చేస్తూ, సైకోల మాదిరిగా మారిపోయారని వారిని కట్టడి చేయవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. గుంటూరు పశ్చిమ కార్యాల యంలో బుధ వారం ఆమె విలేక రులతో మాట్లాడారు. శవాల మీద పుట్టిన పార్టీ వైసీపీ అని, నాడు తండ్రి చనిపోయి ఉంటే, తనను సీఎంను చేయా లని సంతకాలు సేకరణ చేపట్టిన వ్యక్తి జగన్ రెడ్డని ఆమె విమర్శించారు. ఇప్పుడు కూడా పరామర్శల పేరుతో ప్రజల మీద దండ యాత్ర చేస్తున్నాడన్నారు. శవం దొరికితే చాలు బెంగళూరు నుంచి స్పెషల్ ఫ్లైట్ వేసుకొని వచ్చి దండయాత్ర చేయడం, ఆ తరువాత బెంగళూరు వెళ్లి పడుకోవటం జగన్‌రెడ్డి పని అని ఎద్దేవా చేశారు. శవం దొరక్కపోయేసరికి, ఎప్పుడో, ఏదో కారణంతో చనిపోతే దానికి రాజకీయం ఆపాదించటం సిగ్గుచేట న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన ఈ ఘటనకు ప్రభుత్వా నికి ఆపాదించి, తాను పరామర్శ చేస్తానని దండయాత్ర చేయటం ప్రజలను ఇబ్బందులకు గురిచేయటం కాక మరేమిటి? అని ఆమె నిలదీశారు. మీకు మీ పార్టీ నేతల మీద అంత ప్రేమ ఉంటే సంవత్సర కాలం నుంచి ఎందుకు మాట్లా డలేదు. కనీసం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అయినా చేసావా? అని ప్రశ్నిం చారు. సొంత బాబాయిని రాజకీయాల కోసం హత్య చేయించి, డాక్టర్ సుధాకర్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి అనేకమంది బీసీలను హింసించి, చం పేసినా కూడా కనీసం స్పందించని జగన్‌రెడ్డి తెనాలిలో గంజాయి బ్యాచ్‌ని పరామర్శ చేయటానికి వెళ్లి, గంజాయి తీసుకుంటే తప్పేంటి అని సమర్థించడం దుర్మార్గమన్నారు. కర్కశ మనస్తత్వం కలిగిన జగన్‌రెడ్డి అండ్ కోను నియం త్రించాలని ప్రజలందరూ కోరుతున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.


సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎస్ రామనారాయణ రెడ్డి

## నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అవసరం

● ఆచార్య రామనారాయణరెడ్డి

గుంటూరు (విద్య), జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను నూతన ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడానికి అధ్యాపక బృందం ఆధునిక టెక్నాలజీ ఆధారిత ల్యాబ్ బేస్డ్ టీచింగ్‌ను మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అని ఇందిరాగాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్ రామనారాయణ రెడ్డి సూచించారు. మంగళవారం చౌడవరంలోని ఆర్ వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొల్లా శ్రీని వాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్‌డీ డైరెక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఎన్‌వీ శ్రీనివాసరావు, ఐటీబీఏ ప్రధాన పరిశోధకుడు ఎంవీపీ చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

## 21న సీతారామయ్య హైస్కూల్లో యోగా దినోత్సవం

గుంటూరు కార్పొరేషన్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి యోగా కార్యక్రమం స్థానిక లక్ష్మీపురం మెయిన్ రోడ్ లోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య స్కూల్ ప్రాంగణంలో జరుగుతుందని నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ తేదీ ఉదయం 5:30 గంటలకు జరిగే జిల్లా స్థాయి యోగా కార్యక్రమంలో కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కలెక్టర్ నాగ లక్ష్మి, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారని, నగర ప్రజలు, యోగా శిక్షకులు, సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఏఎన్‌యూలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వర్సిటీ ఉద్యోగులు, అధికారులు

# దినచర్యలో యోగా.. భాగం కావాలి

## గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

## ఏఎన్‌యూలో ఘనంగా యోగాంధ్ర 2025



జ్యోతి ప్రజ్వలన చేసి వర్సిటీలో యోగాంధ్రని ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు

పెదకాకాని, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): యోగాను దినచర్యలో భాగంగా చేసుకుంటే శారీరక, మానసిక, ఆరోగ్యపరమైన జీవన శైలి సాధ్యమౌతుందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యోగాంధ్ర -2025 కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కొత్త మధుమూర్తి, కృష్ణా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య రాంజీ, ఏఎన్‌యూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజతో కలసి ఆమె పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025 వేడుకలను జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యములో ఏర్పాటు చేయటమైనదన్నారు. యోగాపై అవగాహన కల్పించడానికి మాస్టర్ ట్రైనర్‌లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇది ఒక్క రోజులో చేసి వెళ్ళే కార్యక్రమం కాదని ఒక అలవాటుగా చేసుకుని నిరంతరం అభ్యసించేలా చేస్తున్నామన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, దాని అనుబంధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎనిమిది వేల మందితో నాగార్జున యూనివర్సిటీ ప్రధాన క్రీడా మైదానంలో కోఆర్డినేటర్ ఎ. రాధిక యోగాసనాలు చేయించారు.

ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి రాష్ట్ర ఛైర్మన్ కె.మధుమూర్తి మాట్లాడుతూ జూన్ 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ ప్రజలకు యోగా అనేది ఒక ప్రాచీనమైన శారీరక వ్యాయామము మాత్రమే కాకుండా మానసిక ఉత్తేజాన్ని కలిగించే కార్యక్రమంగా సందేశాన్ని అందించాలన్నారు. అనంతరం యోగా అభ్యాసకులు యోగా ప్రతిజ్ఞ, మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యోగా నోడల్ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ గణేశ్‌కుమార్, యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య కే రత్నషీలామణి, రిజిస్ట్రార్ జీ సింహాచలం, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, యోగాంధ్ర నిర్వాహకులు ఆచార్య పీపీఎస్ పాల్ కుమార్, వసతి గృహాల వార్డెన్లు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య వీరయ్య, సురేశ్ కుమార్, సిద్దయ్య, రవి శంకర్ రెడ్డి, కో ఆర్డినేటర్‌లు, విభాగాధిపతులు, పరిశోధకులు యోగా అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా.. యోగాంధ్ర

❖ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ❖ ధ్యానబుద్ధ చెంత యోగాసనాలు

అమరావతి, జూన్ 18(ఆంధ్రజ్యోతి) ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా పల్నాడు జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. బుధవారం పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన అమరావతిలోని ధ్యానబుద్ధ ప్రాజెక్టు వద్ద వేలాది మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుష్ అధికారులు, స్థానిక పాఠశాలల విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు, ఉపాధి హామీ కూలీలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. యోగాచార్యులు ఆనందరామ్, జే శ్రీనివాస్, సుజాత, గురవయ్యలు యోగాసనాలను వేయిస్తూ వాటివలన కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ నిత్యం ఉద్యోగరీత్యా, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉండే తరుణంలో ఇలాంటి కార్యక్రమం మనస్సుకు ఆనందాన్ని, ఉల్లాసాన్ని కలుగజేస్తుందన్నారు. కృష్ణానది తీరాన, ధ్యానబుద్ధుని చెంత ఉదయం ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. జిల్లాలోని కొండవీడుకోట, కోటప్పకొండ, అనుపు, అమరావతిలో ఈ యోగాంధ్ర కార్యక్రమాలు చేయడం జరిగిందని, 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరు యోగా చేయాలని పిలుపునిచ్చారు. చివరిగా యోగా గురువులను సన్మానించడము జరిగింది. కార్యక్రమంలో నృత్యప్రదర్శన చేసిన చిన్నారులను కలెక్టర్ అభినందించి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఈ మురళీ, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణీ, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి, డీఈఓ చంద్రకళ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవి, డీపీఓ వెంకటేశ్వరనాయక్, డీఎల్‌డీవో రాజగోపాల్, ఆర్‌డీఓ రమణాకాంత్ రెడ్డి, టూరిజం డీవీఎం చైతన్య, జిల్లా టూరిజం అధికారి జీ నాయుడమ్మ, ఎంపీపీ హనుమంతరావు, సర్పంచ్ పావనీ, మండల స్థాయి అధికారులు రాజగోపాల్, పార్వతీ, తహశీల్దార్ డానియేలు, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



యోగాంధ్రలో పాల్గొన్న కలెక్టర్ అరుణ్‌బాబు, అధికారులు

# సీఆర్డీఏలో జాబ్ మేళా

## ఉద్యోగాలు పొందిన 110 మంది అభ్యర్థులు

తుళ్లూరు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి (ఏపీసీఆర్డీఏ) సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణాశాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సీఆర్డీఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో బుధవారం జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆటో మొబైల్, ఫైనాన్స్, స్కిల్ డెవలప్‌మెంటు రంగాలకు చెందిన 5 ప్రముఖ కంపెనీలైన వరుణ్ మోటార్స్, స్కిల్ క్రాఫ్ట్‌లిమిటెడ్, ఎంవీఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్టు లిమిటెడ్, కేఎంవీ ప్రాజెక్టు లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 409కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించగా 806 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జాబ్ మేళాకు 264 మంది అభ్యర్థులు హాజరు కాగా పలువురు అభ్యర్థులు ఒకటి కంటే ఎక్కువ కంపెనీల ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. జాబ్ మేళాలో 110 మంది ఆఫర్ లెటర్‌లు అందుకోగా 137 మంది అభ్యర్థులు తదుపరి రౌండ్లకు ఎంపికయ్యారు. రాజధాని అమరావతిలో పర్యటిస్తున్న ప్రపంచ బ్యాంకు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు బృందం సైతం సీఆర్డీఏ స్కిల్ హబ్‌లో జరుగుతున్న జాబ్ మేళాను పరిశీలించారు. అభ్యర్థులతో మాట్లాడి ఇంటర్వ్యూలు జరుగుతున్న తీరును పరిశీలించారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో తుళ్లూరులోని స్కిల్ హబ్ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను, రాజధాని యువత, మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను అధికారులు వారికి వివరించారు. ఏపీఎస్ఎస్‌డీసీ నైపుణ్య శిక్షణ అధికారి అరుణ కుమారి జాబ్ మేళా సమన్వయ బాధ్యతలను నిర్వర్తించారు. అలాగే ఎస్‌ఏసీ అసిస్టెంట్ డైరెక్టర్ వీ నరసింహారావు, సీఆర్డీఏ డీసీడీఓ బీ శ్రీనివాసరావు, సీనియర్ లైవ్ లీహుడ్ ఆఫీసర్ శంకర్ తదితరులు పాల్గొని జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియ సాఫీగా నిర్వహించారు.



జాబ్ మేళాలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు

# రూ. 3 కోట్లు.. కమీషన్

- జగనన్న కాలనీ భూముల వ్యవహారంలో నేతల వాటా
- భూముల కొనుగోలుపై విజిలెన్స్ విచారణ
- ఎకరాకు రూ.5లక్షలు ఇచ్చామంటున్నరైతులు



ఇసుకపల్లిలోని 18వవార్డు జగనన్నకాలనీలో ఏర్పాటు చేసిన గృహాలు

రేపల్లె, జూన్ 18(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో అక్రమార్జనే ధ్యేయంగా ప్రతిపనిలోను కమీషన్‌ల రూపంలో అడ్డగోలుగా దోచుకుని కోట్లాది రూపాయలు రైతులకు చెందాల్సిన నగదును అప్పటి వైసీపీ నాయకులు దౌర్జన్యంగా దోచుకుతిన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టటంతో జగనన్నకాలనీల ఏర్పాటులో భూముల కొనుగోలులో విచారణ ప్రారంభించారు. రేపల్లె పురపాలకసంఘ పరిధి ఇసుకపల్లిలోని 18వ వార్డులో వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల కోసం రైతుల వద్ద నుంచి 66ఎకరాల భూమిని సేకరించారు. ఈ భూములు కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి, రైతులకు మధ్య వైసీపీ నాయకులు మధ్యవర్తిత్వం చేసి ఎకరాకు లక్షల రూపాయలు కమీషన్‌ల రూపంలో దోచేశారు. దీనికి తోడుగా అప్పటి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సహాయసహకారాలు అందించటంతో యధేచ్ఛగా రైతులకు చెందాల్సిన సొమ్ము వైసీపీ నాయకుల జేబుల్లోకి వెళ్ళింది. అప్ప ట్లోనే కొంతమంది రైతులు కమీషన్లు ఎందుకు ఇవ్వాలంటూ బాహాటంగానే వాదించినా వైసీపీ ప్రభుత్వ పెద్దలు బెదిరింపులకు గురిచెయ్యటంతో చేసేదిలేక నోరుమూసుకుని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఐదురోజుల కిందట జగనన్నకాలనీ భూముల కొనుగోలుపై రైతులను విజిలెన్స్ అధికారులు రహస్యం గా విచారించారు. విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఎకరా రూ.44లక్షలకు కొనుగోలు చేసిన అప్పటి ప్రభుత్వం రైతుల వద్ద నుంచి రూ.5లక్షలు వైసీపీ నాయకులు తీసుకున్నారని బాహాటంగానే రైతులు విజిలెన్స్ విచారణలో తెలిపారు. దీంతో విజిలెన్స్ అధికారులు భూ ములు ఇచ్చిన రైతుల స్టేట్‌మెంట్లను రికార్డు చేసుకున్నారు. ప్రభుత్వం ప్రతి రైతుకు ఎకరాకు రూ.43, 44లక్షలు వారిఖాతాల్లో జమ చేయగా వెంటనే వైసీపీ నాయకులు, రెవె న్యూ అధికారులు వారివద్ద నుంచి ఎకరాకు రూ.5ల క్షలు చొప్పున కమీష న్లు తీసుకున్నారని విచారణలో తెలిపినట్లు రైతులు వివరించారు. 66ఎక రాలకు రూ.5లక్షల చొప్పున 3.30 కోట్ల రూపాయలు అప్పటి నేతలు, అధికారులు కుమ్మక్కై దోచుకున్నారంటూ రైతులు వాపోతున్నారు.

# ఉపాధ్యాయులు ఎక్కడ?

(5వ పేజీ తరువాయి)

అయ్యారు. అదే స్థాయిలో వెనుకబడిన మండలాలకు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడానికి సుముఖత చూపలేదు. దీంతో ఆయా పాఠశాలల్లో భారీ సంఖ్యలో ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఇప్పటికే విద్యాశాఖకు నివేదిక అందజేశారు.

### రిలీవ్ కాకుండా ఏర్పాట్లు చేసినా..

పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లోని మండ లాల్లో బదిలీ అయినా కొన్ని రోజులు అక్కడే విధులు నిర్వహిం చాలని విద్యాశాఖ మౌఖికంగా ఉపాధ్యాయులను ఆదేశించింది. ఆయా ఉపాధ్యాయులు తమకున్న సెలవుల్ని వాడుకుంటూ బదిలీ అయిన ప్రాంతాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఏం చేయాలో పాలు పోక విద్యాశాఖ అధికారులు మదన పడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులు బోధించాల్సి వస్తోంది. మరికొన్ని పాఠశాలల్లో సీఆర్పీలతో నెట్టుకు రావాలని అధికారులు ప్రయత్నిస్తున్నా వీలు కావడం లేదని సమాచారం.

### కొత్త డీఎస్సీ వస్తేనే భర్తీ..

ప్రభుత్వం ఇప్పటికే మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు నిర్వహిస్తోంది. త్వరలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ తదితర విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా పోస్టులు రానున్నట్లు విద్యాశాఖ వర్గాలు అంచనా. ఈ పోస్టులను ప్రధానంగా బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని మారుమూల పాఠశాలలకు కేటాయించాలని ఆలోచిస్తున్నారు.

# రైలుకిందపడి ఆత్మహత్యాయత్నం

## తల్లి, సంవత్సరం కుమార్తె మృతి.. ఆరేళ్ల కుమారుడు క్షేమం

తెనాలి మారీస్‌పేట, జూన్ 18, (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలో, లేక మరే కష్టమొచ్చిందో కానీ ఇద్దరు చిన్న పిల్లలతో సహా రైలులో ప్రయాణిస్తూ మార్గం మధ్యలోనే దిగేసి మరో రైలుకింద తన ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడిందో బీహార్‌కు చెందిన ఒక మహిళ. తాను, సంవత్సరం కుమార్తెతో సహా మరణిస్తే, చివరి క్షణంలో ఏమని ఆలోచించిందో కానీ ఆరేళ్ల కుమారుడిని మాత్రం పక్కకు నెట్టేయటంతో ఆ బాలుడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. రైల్వే ఎస్ఐ సరస్వతి చెప్పిన వివరాల ప్రకారం... బీహార్ రాష్ట్రంలోని సీతామర్హి జిల్లా బైర్గానియాలోని బింగాహి గ్రామానికి చెందిన పూనందేవి(30) తన ఇద్దరు పిల్లలతో తిరువనంతపురం-నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ, చుండూరు మండలం మోదుకూరు రైల్వే గేటు దగ్గర సిగ్నల్ కోసం రైలు ఆగటంతో అక్కడ దిగేసింది. పక్కనే రైల్వే పనులు చేస్తున్న కూలీల దగ్గర కూర్చుని, వారి దగ్గరే భోజనం కూడా చేసి కూర్చున్న ఆమె ఒక్కసారిగా బుధవారం సాయంత్రం 4.40 గంటల సమయంలో అటుగా మరో రైలు వస్తున్న విషయం తెలుసుకుని ఒక్కసారిగా తన పిల్లలతో సహా ఆ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. తనతోపాటు తన సంవత్సరం వయసున్న చిన్నారిని పట్టుకుని ఉండటం, ఆరేళ్ల కుమారుడు సునీల్‌ను పక్కకు నెట్టేయటంతో తల్లి, కుమార్తె మరణించారు. కుమారుడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. సంఘటన జరిగిన ప్రదేశం చూస్తే హృదయం ద్రవించేలా ఉంది. నెలల చిన్నారి ముక్కలయి విగతజీవిగా పడిఉండటంతో చూసిన వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ప్రాంతం వారు కాకున్నా, వారెవరో తెలియకున్నా సంఘట జరిగిన తీరు చూసి చలించిపోయారు. ప్రాణాలతో బయటపడిన సునీల్ అనే బాలుడిని మాత్రం తెనాలి రైల్వే పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి చిన్నారుల వసతి గృహానికి అప్పగిస్తున్నామని ఆమె చెప్పారు. ఐతే సంఘటన జరిగిన ప్రదేశంలో రైల్వే పనులు చేస్తున్న కూలీలను విచారిస్తే... తన భర్త తాగొచ్చి రోజూ కొడుతుంటాడని, బాధ తట్టుకోలేక ఇంటినుంచి వచ్చేశానని చెప్పిందని వారు వివరించారని తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, బీహార్‌లో ఆమె జిల్లాలోని పోలీసులకు సమాచారం అందించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



తెనాలి రైల్వే స్టేషన్‌లో పోలీసుల దగ్గర దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆరేళ్ల బాలుడు

# బర్లీ పొగాకు.. రైతుకు ఊరట

(5వ పేజీ తరువాయి)

నేరుగా ప్రభుత్వమే రంగంలోకి దిగింది. కొనుగోళ్ల కోసం నేరుగా మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇంతటితో సరిపెట్ట కుండా కొనుగోళ్ల కోసం రూ.300 కోట్ల ప్రత్యేక కేటాయించేలా కేంద్ర పెద్దలను ఒప్పించింది. రాష్ట్రంలోనే కాదు, దేశచరిత్రలోనే పొగాకు కొనుగోళ్ల కోసం మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగడం ఇదే తొలిసారి అని పలువురు చెప్తున్నారు. దీంతో నాలుగు జిల్లాల పరిధిలో ఏడు కేంద్రాల్లో మార్క్‌ఫెడ్ కొనుగోళ్లను ప్రారంభించనున్నది. పర్చూ రు వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారం భించనున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బర్లీ పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

### రెండే గ్రేడ్లు..

గ్రేడ్ల పేరిట రైతులను ఇబ్బంది పెట్టకుండా రెండు గ్రేడ్లుగానే కొనుగోలు చేయాలనే మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. హెచ్‌డీఎం రకానికి క్వింటా ధర రూ.12,000, హెచ్‌డీఎక్స్ రకానికి క్వింటా రూ.6,000గా ప్రభుత్వం ధర నిర్ణయించింది. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలో దాదాపు 4 లక్షల క్వింటాళ్ల వరకు బర్లీ నిల్వలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రాథమికంగా జరిపిన పరిశీలనతో తేలింది. ఇందులో ఒక్క బాపట్ల జిల్లా వాటానే దాదాపు 2.80 లక్షల క్వింటాళ్లుగా ఉండడం గమనార్హం. నాలుగు జిల్లాల పరిధిలో 15 కొనుగోలు కేంద్రాలు తెరవాలనే సూత్రప్రాయ నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఇందులో ఒక్క బాపట్ల జిల్లాలనే ఏడు కాగా మిగిలినవి ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో తెరవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి విడతలో గురువారం బాపట్ల జిల్లాలో మూడు, ప్రకాశం జిల్లాలో ఒకటి, పల్నాడు జిల్లాలో రెండు, గుంటూరు జిల్లాలో ఒకటి చొప్పున కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది.

### తొలి దశలో 15 మిలియన్ల టన్నులు

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లతో వీసీ నిర్వహించారు. బర్లీ పొగాకు చివరి ఆకు వరకు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయాలని ఆదేశించారు. తొలి దశలో 15 మిలియన్ల టన్నులను సేకరించాలని, ఆ తర్వాత దశల వారీగా పెంచుకుంటూ పోవాలని సూచించారు. పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# మహిళల భద్రతలో రాజీలేని పోరాటం

## జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్

గుంటూరు సిటీ, జూన్ 18(ఆంధ్రజ్యోతి): మహిళల భద్రత, రక్షణ, సంరక్షణ, హక్కుల పరిరక్షణతో పాటు, దాడులకు గురైన బాధిత మహిళలకు న్యాయం అందించి, వారికి పునరావాసం కల్పించేలా జాతీయ మహిళా కమిషన్ రాజీ లేకుండా కృషి చేస్తుందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ అన్నారు. బుధవారం గుంటూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజతో కలసి మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో మహిళలు అందించిన ఫిర్యాదులపై విచారణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గత సంవత్సరంన్నర కాలంగా వివిధ జిల్లాల నుంచి అందిన ఫిర్యాదులలో లోక్ అదాలత్ తరహా మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమం ద్వారా 2024-25 సంవత్సరానికి సంబంధించి 60 ఫిర్యాదులను, విచారణ చేయటం జరుగుతుందన్నారు. కమిషన్‌కు వచ్చిన ఫిర్యాదులలో ఎక్కువగా గృహహింస, సైబర్ నేరాలు, వరకట్న మరణాలు, లైంగికదాడులు, హత్యలు, హత్యాచారయత్నాలు, హత్యాయత్నాలు తదితర కేసులు ఉన్నాయన్నారు. అదేవిధంగా పోలీసుల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని, విచారణ ఆలస్యం అవుతుందని, నిందితు లను అరెస్ట్ చేయటం లేదని, సరియైన సెక్షన్లు నమోదు చేయటం లేదని ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇటువంటి ఫిర్యాదులను నిబంధనల మేరకు విచారించి కమిషన్‌కు ఉన్న జ్యుడీషియల్ అధికారాల మేరకు చర్యలు తీసుకొని పోలీసులకు అవసరమైన ఆదేశాలను జారీ చేయటం జరుగుతుందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతుల ఆత్మగౌరవం కించపరిచేలా అనేక సంఘటనలు జరుగుతున్నాయని పలువురు మహిళా రైతులు కమిషన్ కు ఫిర్యాదు చేస్తూ కన్నీరు పెట్టుకున్నారన్నారు. ఇటువంటి సంఘటనలపై రాజీ లేకుండా కమిషన్ తీవ్రంగా స్పందిస్తుందని, దీనిని జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ దృష్టికి, సంబంధిత మంత్రిత్వ శాఖల దృష్టికి తీసుకువెళ్ళి నిందితులకు సరైన జడ్జిమెంట్ ఇచ్చేలా పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో అమరావతి మహిళలపై జరిగిన దాడులపై అప్పుడే జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయించటం జరిగిందని, అప్పుడు కమిషన్ నుంచి వచ్చిన అధికారులు సక్రమంగా విచారణ చేయలేదన్నారు. గతంలో కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులను రీ ఓపెన్ చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాజధాని ప్రాంత మహిళా రైతులు, అమరావతి మహిళలపై చేసిన అవమానకరమైన, అభ్యంతకరమైన వాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. జిల్లా పరిషత్‌కు విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందాకు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, రాష్ట్ర మహిళా, మిషన్ శక్తి అసిస్టెంట్ డైరెక్టర్ ఏఎల్ఆర్ కుమారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్ఞాన ప్రసూన, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు చెన్నయ్య, రాష్ట్ర మహిళా కమిషన్ లీగల్ కౌన్సిలర్ పూజిత, ఒన్ స్టాప్ సెంటరు లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మీ, న్యాయసేవాధికార సంస్థ తరుపున కట్టా కాళిదాసు, పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.




విలేకరులతో మాట్లాడుతున్న జాతీయ మహిళా కమిషన్ మెంబర్ అర్చన మజుందార్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తదితరులు

# గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు



## దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 415 బస్తాల పసుపు విక్రయాలు జరిగాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,000, గరిష్ఠధర రూ.9,850, మోడల్‌ధర రూ.9,400 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,000, గరిష్ఠధర రూ.9,850, మోడల్‌ధర రూ.9,600 పలికాయి.

## రేపు మెగా వైద్యశిబిరం

మంగళగిరి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. లక్ష్మీ ఆరుష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, మెడ్ స్టార్ హాస్పిటల్స్ సౌజన్యంతో మంగళగిరి వైష్ణవి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న ఈ వైద్యశిబిరంలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు, వివిధ వైద్య విభాగాధిపతులు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. పేర్లు నమోదు చేసుకోవడం కోసం సెల్: 87122 72928, 77023 33121 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## బ్యాంకర్ల సమావేశం వాయిదా

తాడికొండ, జూన్ 18(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ స్థాయిలో వివిధ బ్యాంకుల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం వాయిద వేసినట్లు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం తాడికొండలోని షిర్డి సాయిబాబా కల్యాణ మండపంలో బ్యాంకర్లతో సమీక్ష ఏర్పాటు చేశారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమం జరుగుతుందని ప్రకటించగా ఎమ్మెల్యే టైం ప్రకారం సమావేశానికి హాజరయ్యారు. అయితే బ్యాంకర్లు 70 మందికి గాను కేవలం 30 మంది మాత్రమే రావటంతో టీడీపీ మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్ బ్యాంకర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సమీక్షకి ఏర్పాటు చేసిన హాల్ రిసౌండ్ రావటంతో సమావేశాన్ని వాదాయి వేశారు. ఈనెల 24న సమావేశాన్ని మరోసారి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎడ్డూరి హనుమంతరావు, గుంటుపల్లి మధుసూదనరావు, నీలాల కృష్ణారావు, సాంబశివరావు, షేక్ సుభాని, తహసీల్దార్ మెహర్‌కుమార్, ఏపీఎం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన టీడీపీ నేతలు

తాడేపల్లి టౌన్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పోలీసుస్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ వీరేంద్రబాబును బుధవారం టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతి నిధి, దానబోయిన సుందరరావుయాదవ్, ఇట్టా భాస్కర్, తాడిబోయిన భాస్కర్, ఉయ్యాల శ్రీను, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏ తొలగింపుపై విచారణ

ప్రత్తిపాడు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు గ్రామంలోని సిరి గ్రామైఖ్య సంఘం వీవోఏను అక్రమంగా తొలగించారంటూ లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌డీవో వై పిచ్చిరెడ్డి విచారణ నిర్వహించారు. ఈ గ్రామైఖ్య సంఘానికి సంబంధించి అన్ని సంఘాల అధ్యక్షులను కార్యాలయానికి పిలిపించి వారి నుంచి రాత పూర్వకంగా స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తానని తెలిపారు.

## నోట్ పుస్తకాల వితరణ

ఫిరంగిపురం, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురంలోని ఆరోగ్యనగర్ కాలనీలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్‌ఎం పాలడుగు ప్రసాదు విద్యార్థులకు నోట్ పుస్తకాలను వితరణ చేశారు. అంతేగాక ప్రభుత్వం బాలలకు అందించిన బ్యాగ్‌లు, అచ్చు పుస్తకాలు, బూట్లు, బెల్టులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖలీల్, అనీల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

పెదనందిపాడు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని పీఏఎస్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు పాతూరి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పీఏఎస్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా బుధవారం విద్యార్థులకు యోగాపై శిక్షణనిచ్చారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా చేయాలని దీని వల్ల ఒత్తిడికి లోనుకాకుండా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.

## కిల్కారి ప్రోగ్రాంపై అవగాహన

మంగళగిరిసిటీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): నూతక్కి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కిల్కారి ప్రోగ్రాంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు మాట్లాడుతూ కిల్కారి ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్‌కాల్ ద్వారా సమాచారాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు

# బ్యాంకు ముసుగులో విచ్చలవిడిగా మైక్రో ఫైనాన్స్

- నియోజకవర్గంలో బంధన్ బ్యాంకు నిర్వాకం
- గ్రూపులు చేసి వారాలకు వసూలు చేస్తున్న తీరు
- వారాంతపు కిస్తీలతో బలైపోతున్న మహిళలు
- అక్రమాలపై పోలీసులను ఆశ్రయించడంతో వెలుగులోకి వచ్చిన వైనం



ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్‌లో బంధన్ బ్యాంకు సిబ్బంది, బాధిత మహిళలతో మాట్లాడుతున్న ఎస్‌ఐ నాగేంద్ర

ప్రత్తిపాడు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ప్రాంతంపై మైక్రో ఫైనాన్స్ కోరలు చాచింది. పేద, బడుగు వర్గాల అవసరాలను ఆసరా చేసుకుని డబ్బులు ఇచ్చి వేధించడం పరిపాటిగా మారింది. ఇటీవల కాలంలో గుంటూరు కేంద్రంగా నడుస్తున్న రెండు ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ సంస్థల అరాచకాలు మరుగున పడక ముందే ఇప్పుడు బ్యాంకు ముసుగులో మహిళలను పట్టి పీడిస్తున్న మరో సంస్థ బాగోతం బయటకు వచ్చింది. బ్యాంకుకు సంబంధించిన వ్యక్తులు ఇచ్చిన లోను డబ్బులు ఇవ్వక పోవడంపై బాధితులు ప్రత్తిపాడు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయాలు బయటకు వచ్చాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో మైక్రో ఫైనాన్స్‌కు ఎలాంటి అనుమతులు లేవు. అలాంటిది ప్రత్తిపాడులో బంధన్ బ్యాంకు ఏర్పాటు చేసి మహిళలను గ్రూపులుగా చేసి వారికి డబ్బులు ఇస్తున్నారు. డ్వాక్రాలో మాదిరిగానే ఆ గ్రూపునకు ఒక లీడర్‌ను ఏర్పాటు చేసి డబ్బులు అందరి వద్ద వసూలు చేసి ఇప్పించే బాధ్యతను అప్పగిస్తున్నారు. అయితే ఇందులో సుమారు 30 మంది వరకు గ్రూపు సభ్యులు ఉంటారు. ఈ గ్రూపు సభ్యులందరికీ ఒక్కొక్కరికి రూ.50 వేల నుంచి లోను ప్రారంభమవుతుంది. సాధారణంగా కిస్తీలు నెలకు మాత్రమే ఉంటాయి. కానీ ఇక్కడ మాత్రం వారం వారం కిస్తీలను వసూలు చేస్తున్నారు. ఇందులో పొరబాటున ఒకరు ఏదైనా కారణంతో డబ్బు చెల్లించలేకపోతే ఇక వారి పని అయిపోయినట్టే. మిగిలిన వారు తలా కొంత డబ్బులు వేసుకుని చెల్లించవలసిన పరిస్థితి వస్తుంది. ఈ విషయంలో గ్రూపు లీడర్ పూర్తి బాధ్యత తీసుకోవలసి ఉంటుంది. చాలా మంది మహిళలు అవసరానికి డబ్బులు తీసుకుని వీరి వేధింపులు భరించలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయంలో బ్యాంకు మేనేజర్ మూర్తి, కలక్షన్ ఏజంట్ శివలు మాత్రం తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయంటున్నారు. బ్యాంకుపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులకు తాము ఇవ్వవలసిన డబ్బులు ఇస్తూ ఎస్‌ఐ ముందు బ్యాంకు సిబ్బంది దురుసుగా మాట్లాడారు. ఇక నుంచి వారంవారం కిస్తీలు కట్టక పోతే మీసంగతి చూస్తాం.. మీఇంటికి వస్తాం అంటూ దురుసుగా బెదిరింపులకు దిగారు.

**డీఆర్‌డీఏ అధికారులకు ఇప్పటికే ఫిర్యాదులు**

అయితే బంధన్ బ్యాంకు వ్యవహారంలో ఇప్పటికే పలు గ్రామాల నుంచి అనేక ఫిర్యాదులు అందాయి. ఇటీవల డ్వాక్రా సంఘాలకు సంబంధించి పలు గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఇదే అంశంపై ఏపీ ఎం దృష్టికి వచ్చాయి. దీనిపై పలు మార్లు ఇక్కడ మైక్రో ఫైనాన్స్‌కు పర్మిషన్ లేదని, ఎలాంటి లావాదేవీలు జరపడానికి వీల్లేదంటూ బంధన్ బ్యాంకు సిబ్బందిని ఏపీఎం లాజరు కోరారు. అయినా ఇంతవరకు మైక్రో ఫైనాన్స్‌కు మాత్రం బ్రేకులు పడలేదు.

**సొమ్ము చెల్లించవద్దని చెప్పా : ఏపీఎం**

బంధన్ బ్యాంకు వద్ద తీసుకున్న డబ్బులు ఏమీ చెల్లించవద్దని అన్ని గ్రామాల్లో జరిగిన మీటింగ్‌ల్లో చెబుతున్నామన్నారు. ఈ బ్యాంకు వల్ల డ్వాక్రా గ్రూప్ పేమెంట్స్ ఆగిపోతున్నాయన్నారు. చాలా గ్రూపులు డబ్బులు చెల్లించ లేకపోతున్నారన్నారు. మండలంలో ఇది చాలా సమస్యగా ఉందన్నారు.

## రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుట్ర

● ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), జూన్ 18(ఆంధ్రజ్యోతి): ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి జగన్మోహన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నాడని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఒక ప్రకటనలో ఆరోపించారు. బెట్టింగ్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి విగ్రహాలు పెట్టడం, పరామర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. గత ఏడాది చనిపోతే ఇప్పుడు జగన్ హంగామా చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. బెట్టింగ్ చేస్తున్నాడని నాగమల్లేశ్వరరావుపై వైసీపీ హయాంలోనే రెండు కేసులు ఉన్నాయని, ఆయన మరణానికి టీడీపీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నిర్వాహకంతో వెంగళాయపాలెం గ్రామానికి చెందిన దళిత వృద్ధుడు చనిపోయాడని, ఇది ముమ్మాటికి జగన్‌రెడ్డి చేసిన హత్యేనని తెలిపారు. పోలీసుల అనుమతి ఉండదూ.. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉండదూ.. అసలు నాయకుడికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా జగన్‌కు లేదని మండిపడ్డారు. అందుకే రౌడీ షీటర్లకు మద్దతు, గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడమని ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రానికి మోదీ వస్తున్న నేపథ్యంలో జగన్ ఇటువంటి కుట్ర పన్నుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జరుగుతున్న సమయంలో రాష్ట్రానికి జగన్ అవసరం లేదని స్పష్టం చేశారు.

## సింగయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



సింగయ్య కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు

మేడికొండూరు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ ఢీకొట్టి మృతి చెందిన రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామానికి చెందిన సింగయ్య కుటుంబానికి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అండగా నిలబడ్డారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.50 వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. జీజీహెచ్‌లో మృతుడి భార్యకు నియోజకవర్గ కూటమి నాయకులు బుధవారం ఆ సాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేరని ఆయన రాగానే కుటుంబాన్ని నేరుగా పరామర్శించి కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పైపులైన్ల మరమ్మతు పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సింగయ్యను అకారణంగా వైసీపీ నాయకులు చంపేశారని మండిపడ్డారు. మృతిపై స్పందించక పోవడం జగన్ నైజానికి నిదర్శనమని విమర్శించారు. కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు, లీలాకృష్ణ, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో రావెల విద్యార్థినులు స్టేట్ ఫస్ట్



విద్యార్థినులను సన్మానించిన ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

తాడికొండ, జూన్ 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీల్లో స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థినులను ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ సన్మానించారు. బుధవారం తాడికొండలోని షిర్డిసాయిబాబా కల్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి బ్యాంకర్లతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీల్లో భాగంగా అండర్-10, 18 బాలికల విభాగంలో రావెల గ్రామానికి చెందిన విద్యార్థినులు పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పోటీల్లో పీ వెంకట త్రివేణి, పీ భార్గవి, ఎం అక్షయ, ఏ పూజిత, బీ.అనూష లు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థినులను, ట్రైనర్‌ను ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ నెల 21న విశాఖలో రికార్డు స్థాయిలో యోగాంధ్రను నిర్వహించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సమతావాణి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంతేటి బ్రహ్మయ్య, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బేతపూడి రాజశేఖర్, టీడీపీ మండల అధ్యక్షుడు తలశిల ప్రసన్నకుమార్, ఎడ్డూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పొగాకు కొనుగోలు చేస్తాం

● జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ

పెదనందిపాడు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం త్వరలో రైతుల వద్ద పొగాకు కొనుగోలు చేస్తుందని జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ అన్నారు. మండలపరిధిలోని వరగానిలో పొగాకు నిల్వలను బుధవారం ఆయన పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొగాకును గ్రేడింగ్ చేసుకోవాలని, తప్పనిసరిగా సీఎం యాప్‌లో నమోదు చేసుకోవాలని, అలా చేసుకున్న వారి నుంచే కొనుగోలు చేస్తామని తెలిపారు. గుంటూరులోని చుట్టుగుంట సెంటర్ సమీపంలోని వీర హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్, పెదకాకానిలోని రెండు గోడౌన్లను ప్రభుత్వం తీసుకుందని, నమోదు చేసుకున్న రైతులకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం తీసుకువెళ్లి అమ్ముకోవచ్చునని తెలిపారు. తొలుత రైతుసేవా కేంద్రంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నరసింహులు, మార్కెట్ డీఎం నరసింహారెడ్డి, తహసీల్దార్ హేమప్రియ, ఏవో ఐ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పనిచేద్దాం

● తాడేపల్లి మండల నూతన అధ్యక్షుడు దాసరి కృష్ణ



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దాసరి కృష్ణ

తాడేపల్లి (వడ్డేశ్వరం), జూన్ 18 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ నేత లు, కార్యకర్తలు కలిసికట్టుగా ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా పార్టీ అభ్యున్నతికి మరింత కృషి చేయాలని తాడేపల్లి మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దాసరి కృష్ణ అన్నారు. బుధవారం వడ్డేశ్వరంలో దాసరి కృష్ణను ఘనంగా స్థానిక టీడీపీ శ్రేణులు సత్కరించి అంజుమన్ పెద్దలతో, పాస్టర్లతో ఆశీర్వచనాలు అందజేయించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఈపూరి కోటయ్య, సీనియర్ టీడీపీ నేత కాట్రగడ్డ మధుసూదనరావు, గాదె బసివిరెడ్డి, చావలి సురేష్, అబ్రహం, నాగూర్‌వలి, నాగూర్, షేక్ ఇమాంసా, గాదె శ్రీను, లాం నరేష్, జాకీర్, గఫూర్, కరీమా, మౌనిక, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో యువకుడి అరెస్టు

పెదనందిపాడు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి) : మండలపరిధిలోని పుసులూరులో బాలికను వేధించిన కేసులో యువకుడిని బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ మధుపవన్ తెలిపారు. బాలికను అదే గ్రామానికి చెందిన కే నాగాంజనేయులు వేధింపులకు గురి చేయడంతో విచారణ జరిపి అరెస్టు చేసి బాపట్ల కోర్టుకి హాజరు పరిచినట్లు ఆయన చెప్పారు.

## నిత్య అన్నదాన పథకానికి భక్తుల విరాళం

● ఒకరు రూ.లక్ష, మరొకరు రూ51.500లు
● ఆలయ ఉపకమిషనర్ లీలాకుమార్

పెదకాకాని, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని దుగ్గిరాల వాస్తవ్యులు బొల్లు శివసాంబ్రాజ్యం జ్ఞాపకార్థం బొల్లు వెంకటేశ్వర ప్రసాద్ కుమారుడు బొల్లు నాగ వెంకట్ దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు రూ.లక్ష విరాళాన్ని, అదేవిధంగా పాత గుంటూరు వాస్తవ్యులు ఆవుల గాలిరెడ్డి జ్ఞాపకార్థం ఆవుల శివకుమార్ దేవస్థాన నిత్య అన్నదాన పథకానికి రూ.51,500లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరివిగా విరాళం సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

## పాడి రైతుల సంక్షేమమే సంగం డెయిరీ ధ్యేయం

● కొల్లా వీరయ్య చౌదరి



బీమా పరిహారం చెక్కు అందజేస్తున్న సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, డైరెక్టర్లు శ్రీనివాసరావు, వెంకటసుబ్బయ్య

కాకుమాను, జూన్ 18(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా సంగం డెయిరీ కృషి చేస్తుందని సంగం డెయిరి మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి అన్నారు. మండలపరిధిలోని అప్పాపురం ఎంపీడబ్ల్యూఎస్ బుధవారం పాడి రైతు లక్కాకుల రవి ఏప్రిల్‌లో హఠాన్మరణం చెందాడు. సంగం డెయిరీ డీవీసీ అభయ పథకం ద్వారా రైతు కుటుంబసభ్యురాలు అయిన లక్కాకుల మాధవికి బీమా పరిహారం రూ.60 వేల చెక్కు, మట్టి ఖర్చుల నిమిత్తం మరో పది వేలు నగదు సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, డెయిరీ డైరెక్టర్‌లు గొల్లపూడి శ్రీనివాసరావు, దేవిరెడ్డి వెంకట సుబ్బయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా కొల్లా వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రతి పాడి రైతును ఆదుకునేందకు సంగం డెయిరీ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కృషి చేస్తారని తెలిపారు. డైరెక్టర్‌లు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి పశువులకు, రైతులకు బీమా అందిస్తున్న సంస్థ సంగం డెయిరీ మాత్రమేనన్నారు. మరో డైరెక్టర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ డెయిరీకి వచ్చిన లాభాల్లో రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వడ్లమూడి డీవీసీ హాస్పిటల్‌లో కూడా పాడి రైతులకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షురాలు నూతి వీరకుమారి, బాపట్ల జోనల్ మేనేజర్ తెల్లప్రోలు వీరేంద్రకుమార్, రూట్ సూపర్‌వైజర్ గంగాధర్, వేతన కార్యదర్శి మేడికొండూరు సాంబశివరావు, టెస్టర్ గోనుగుంట్ల వరప్రసాద్, స్థానిక పాల రైతులు శ్రీనివాసరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో బీసీలకు ప్రాధాన్యం : దానబోయిన



పల్లబోతుల శ్రీనివాసరావుకు అభినందనలు తెలుపుతున్న నేతలు

మంగళగిరి సిటీ, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): నాడు ఎన్టీఆర్ నుంచి నేడు సీఎం చంద్రబాబు వరకు బీసీలకు ప్రాధాన్యమిచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. మంగళగిరి మండల టీడీపీ అధ్యక్షుడిగా నియమితులైన పల్లబోతుల శ్రీనివాసరావును పార్టీ నేతలు, కార్యకర్తలు బుధవారం కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దానబోయిన మాట్లాడుతూ టీడీపీ అంటేనే బీసీల పార్టీ అన్నారు. పల్లబోతుల శ్రీనివాసరావు 8 మార్లు గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా, జిల్లా బీసీ సెల్, తెలుగుయువత కార్యదర్శిగా సమర్థవంతమైన సేవలు అందించారని చెప్పారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఆయన అందించిన సేవలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కరరావు, గుంటూరు చానల్ నీటి సంఘాల చైర్మన్ మాణిక్యాల రవి, నేతలు దానబోయిన రామరాజు, బ్రహ్మయ్య, వెంకటేశ్వరరావు, మహమ్మద్ ఇబ్రహీం, కొరిమి రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత వ్యాపారులకూ పరిహారం ఇప్పించాలి

● దుగ్గిరాల పసుపు వ్యాపారులు



తెనాలి ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న దుగ్గిరాల పసుపు వర్తకులు

దుగ్గిరాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని కోల్డ్‌స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులకు కూడా రైతులతోపాటు నష్టపరిహారం ఇప్పించాలని దుగ్గిరాల పసుపు వ్యాపారులు బుధవారం కోరారు. ప్రమాదానికి సంబంధించి విచారణ జరిపిన అనంతరం బీమా సంస్థలు నష్టపోయిన వారికి పరిహారం ఇచ్చేందుకు బాండ్లను పరిశీలించిన విషయం విదితమే. పసుపు వ్యాపారులు ఇటీవల కలెక్టర్ కార్యాలయంలోనూ తమకు పరిహారం ఇప్పించాలంటూ వినతి పత్రం అందించిన విషయం తెలిసిందే. 2024 జనవరి 19న దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో కోట్ల రూపాయల పసుపు పంట దగ్ధమైపోయిందని, ప్రమాదంలో నష్టపోయిన వారికి క్వింటాల్‌కు రూ.7వేల చొప్పున పరిహారం చెల్లిస్తామని ఒప్పందం చేసియున్నారని తెలిపారు. ఐతే ప్రస్తుతం రైతులకు మాత్రమే పరిహారం చెల్లిస్తామని చెబుతున్నారు. తమకు కూడా రైతులతోపాటే, ఒప్పందం చేసుకున్న ప్రకారం నగదు అందించాలని అధికారు లను కోరుతూ పాశం దేవేంద్రనాథ్, పడుచూరి శ్రీనివాసులు, బాజి, పుల్లయ్య, పలువురు వ్యాపారులు, యార్డు కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటసుబ్బారావుకు వినతిపత్రం అందించారు.

## డయేరియా మరణాల నిర్మూలనకు కృషి

● జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

ప్రత్తిపాడు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): డయేరియా వల్ల మరణాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఏ శ్రావణ్‌బాబు తెలిపారు. ప్రత్తిపాడులోని సచివాలయంలో ఐదేళ్లలోపు చిన్నారులకు ఓఆర్ఎస్, జింక్ ట్యాబెట్ల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా ఈ ట్యాబెట్లను 14 రోజుల పాటు మింగించాలన్నారు. అన్ని సబ్‌సెంటర్‌లపాటు పీహెచ్‌సీలలో ఇవి అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

## సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌ఐ

దుగ్గిరాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని దుగ్గిరాల ఎస్‌ఐ ఎస్ వెంకటరవి అన్నారు. ఈమనిలో బుధవారం రాత్రి పల్లెనిద్రలో ఎస్‌ఐ పాల్గొన్నారు. ఈమని దళితవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రజలను ఉద్దేశించి ఎస్‌ఐ మాట్లాడుతూ ఫోన్‌లో వచ్చే గుర్తుతెలియని వెబ్‌సైట్‌లను క్లిక్‌చేసి మోసపోవద్దని, మీకు లాభాన్ని చేకూరుస్తామంటూ తప్పుడు ప్రకటనలు, అత్యాశ చూపించే ప్రకటనలను నమ్మవద్దని సూచించారు. అమ్మాయిలు కొత్తవారికి, తెలియని వారికి మెసేజ్‌లు షేర్‌చేసి చిక్కుల్లో పడవద్దని అన్నారు. మీకు ఎలాంటి అనుమానం వచ్చినా 1930కి కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

## బాకీ సొమ్ము అడిగినందుకు దౌర్జన్యం

మంగళగిరి, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): తనకు ఇవ్వవలసిన బాకీ సొమ్ము అడిగినందుకు ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు దౌర్జన్యం చేసి చంపుతామని బెదిరిస్తున్నాడని రెవెన్యూ విభాగం విశ్రాంత సూపరింటెండెంట్ రవీంద్ర ఆరోపించారు. మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండేళ్ల క్రితం హైదరాబాద్ శివారులో జంజనం కోటేశ్వరరావు వెంచర్ ఏర్పాటు చేశారని, అందులో సుమారు రూ.18 లక్షల నగదు చెల్లించి ప్లాట్ కొనుగోలు చేసి సేల్ ఆఫ్ అగ్రిమెంట్ చేయించుకున్నానని చెప్పారు. ఆ తర్వాత వెంచర్ నిర్మాణం ఆగిపోయిందని, కట్టిన అడ్వాన్స్ నగదు రూ.18 లక్షలు తిరిగి ఇస్తానని చెప్పి దాట వేస్తున్నా డని వాపోయారు. డబ్బులు అడిగిన ప్రతిసారి తన అనుచరులతో కలిసి దాడికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. కోటేశ్వరరావు వల్ల తనకు ప్రాణ హాని ఉందని గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశానన్నారు. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న కోటేశ్వరరావుపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

## సేద్యపు నీటి కుంటలపై రైతులు దృష్టి పెట్టాలి : డ్వామా పీడీ



కోయవారిపాలెంలో నీటికుంటలను పరిశీలిస్తున్న డ్వామా పీడీ శంకర్

ప్రత్తిపాడు, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సేద్యపు నీటి కుంటలపై గ్రామీణ ప్రాంతాలలోని రైతులు దృష్టి పెట్టాలని డ్వామా పీడీ శంకర్ అన్నారు. మండలపరిధిలోని కోయవారిపాలెంలో ఆయన పర్యటించారు. గ్రామంలో రైతులతో మాట్లాడారు. వారికి ఫాంపాంట్స్ వలన కలిగే ప్రయోజనాలకు రైతులకు వివరించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు.

## పాలస్తీనాపై దాడులకు కొవ్వొత్తులతో నిరసన

మంగళగిరి, జూన్ 18(ఆంధ్రజ్యోతి): పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిడమర్రు రావిచెట్టు సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. సీపీఎం నేత ఎం భాగ్యరాజు మాట్లాడుతూ అమెరికా అండతో పాలస్తీనా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను అందరూ ఖండించాలని కోరారు. స్కూళ్లు, జనావాసాలపై దాడులు జరపడం హేయమన్నారు. యుద్ధాల వల్ల సమస్యలు పరిష్కారం కావని, మానవ వినాశనం జరుగుతుందని, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



## నేటి యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

● మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు

తెనాలి, మారీసుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): నేడు గురువారం జరగనున్న యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు అన్నారు. 500మంది విద్యార్థులతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉదయం 6.30గంటలకు ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జ్ కమిషనర్ లక్ష్మీతిరావు, ప్రసాద్ తదితరులు

## అన్న క్యాంటీన్‌లో ఇన్‌చార్జ్ కమిషనర్ తనిఖీ

తెనాలి, మారీసుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ సెంటర్‌లో అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ లక్ష్మీతిరావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని క్యాంటీన్ సిబ్బందికి సూచించారు. క్యాంటీన్‌లో వినియోగదారులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్కరణలు విరమించాలి: బాబుప్రసాద్

తెనాలి అర్బన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): సంస్కరణల పేరిట విద్యుత్ భారాన్ని విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్ చెప్పారు. చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో అదాని స్మార్ట్ మీటర్లను అమలు చేస్తూ తద్వారా ఎన్నో సమస్యలకు కారణం అవుతున్నారని విమర్శించారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. పన్నులు పెంచబోమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆస్తిపన్ను పెంచేందుకు వార్డులలో సర్వే మొదలుపెట్టారని ఆరోపించారు. షేక్ హుస్సేన్‌వలి, దుర్గాప్రసాద్, పద్మజ, మరియమ్మ పాల్గొన్నారు. చినరావూరు పార్కు సెంటర్‌లో న్యాయవాది పిల్లి ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించారు.



కల్యాణ పూజలందుకున్న శ్రీవీరాంజనేయస్వామి

## నేత్ర పర్వంగా వీరాంజనేయస్వామి కల్యాణం

పొన్నూరు టౌన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీరాంజనేయ స్వామి ఆలయం శాంతికల్యాణం నేత్రపర్వంగా సాగింది. పూర్వాభాద్ర నక్షత్రంను పురస్కరించుకుని శ్రీసువర్చలా సమేత వీరాంజనేయస్వామి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అర్చకస్వాముల ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫ్రంట్ ఇన్‌చార్జిగా మెమన్ బాషా

పొన్నూరు టౌన్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా షేక్ మెమన్ బాషా బుధవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా మెమన్ బాషాను ముస్లిం మైనార్టీ సంఘాలు పట్టణంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్, ఫైజుల్లాఖాన్, బాజీ, దాసరి విజయ్, షకూర్, అల్తాఫ్ యురాబీ, షేక్ నజీర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు అభినందన

తెనాలి అర్బన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. విజయవాడలోని కమిషనర్ కార్యాలయంలో బొకే అందించి ఈ పదవికి ఎంపిక కావడంపై అభినందించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అంకితభావంతో పార్టీలో ఉన్న ఆయనను ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవం కల్పించారని ఎస్సీ, ఎస్టీలంతా ఈ పదవికి తగిన న్యాయం చేసే వ్యక్తిని ఎంపిక చేశారని భావిస్తున్నట్లు చెప్పారు.

## పొలం వివాదంలో ఘర్షణ

అమృతలూరు, జూన్ 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మూల్పూరులో పొలం వివాదంలో బుధవారం ఘర్షణ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తెనాలికి చెందిన వేములపల్లి రజని, తన సోదరి కుమారుడు వెనిగళ్ళ సునీల్‌కుమార్‌ను వెంటబెట్టుకుని మూల్పూరులో తమకు చెందిన పొలంను దుక్కి దున్నేందుకు వెళ్లారు. గ్రామానికి చెందిన వారి బంధువులు యలవర్తి భూషయ్య, యలవర్తి శోభారాణిలతో పాటు మరికొంతమంది తమపై దాడి చేశారని తెనాలి వైద్యశాలలో చికిత్స పొందుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఉపాధికి దగ్గరి మార్గం ఐటీఐ

● 20 ఏళ్ల వయసుకే సంపాదన
● మిషన్లతో పాటు సాంకేతిక పరిజ్ఞానం జోడింపు
● వేధిస్తున్న సిబ్బంది కొరత

తెనాలి అర్బన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సత్వర ఉపాధికి దగ్గర మార్గంగా ఐటీఐలు ఊతం ఇస్తున్నాయి. ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లలో చేరే విద్యార్థులకు జిల్లాలో వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి కొన్ని, కానివారికి మరికొన్ని కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఐటీఐలలో కోర్సుల్లో చేరే విద్యార్థులకు మిషన్లపై ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వడంతోపాటు కంప్యూటర్లు ఏర్పాటుచేసి సాంకేతిక పరిజ్ఞానం సైతం అందుబాటులోకి తెచ్చారు. జిల్లాలో తెనాలి, గుంటూరులో ప్రభుత్వ ఐటీఐలు ఉండగా మరో పది ప్రైవేట్‌రంగంలో నడుస్తున్నాయి. వీటిలో 1484మందికి ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మిషనిస్టు, మోటార్ మెకానిక్, వైర్‌మెన్, వెల్డర్, డీజిల్ మెకానిక్, డీసీ వంటి పలు కోర్సులలో శిక్షణ లభిస్తోంది. శిక్షణ పొందిన వెంటనే విద్యార్థులకు అప్రంటీస్ లభించడంతో పాటు 20ఏళ్ల వయసులోనే సంపాదనకు అవకాశాలు అందుతున్నాయి.



తెనాలి ఐటీఐ ప్రాంగణం



లోపల ఉన్న యంత్రాలు

### మధ్యలో చదువు మానేసినా...

విద్యార్థులు చదువు మధ్యలో మానేసినా కూడా వారికి హౌస్‌వైరింగ్, మోటార్ వైండింగ్, వెల్డింగ్ వంటి పలు వృత్తివిద్యలు నేర్పిస్తున్నారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వృత్తినైపుణ్యం ఉన్నవారి కొరత ఎదుర్కొంటున్నారు. ఐటీఐలో చేరే విద్యార్థులు తమ సొంత ప్రాంతాల్లోనే పనిచేసి ఉపాధిపొందే మార్గాలు ఎన్నో ఉన్నాయి. ఐటీఐ చదివితే చాలు పని నేర్చుకున్న వారికి పరిశ్రమలు, చిన్నపాటి వస్తువులు తయారుచేసే సంస్థలు సైతం వెంటనే ఉపాధి ఇస్తున్నాయి.

### కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు...

ఐటీఐ విద్యార్థులు తాము నేర్చుకునే కోర్సుల్లో థియరీతోపాటు ప్రాక్టికల్స్ చేసేందుకు పలు విభాగాల్లో మిషన్లు అందుబాటులో ఉన్నాయి. తమ పనితీరును మెరుగుపరుచుకునేందుకు కంప్యూటర్ ల్యాబ్‌లు సైతం ఏర్పాటుచేశారు. వృత్తి నైపుణ్యం పొందేందుకు ఏఆర్, వీఆర్ ల్యాబ్‌లో నెట్ సౌకర్యంతో కంప్యూటర్లు, వీఆర్ ల్యాబ్‌లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రూ.2కోట్లు కేటాయించి విద్యార్థులు నైపుణ్యం పెంచుకునేలా అవసరమైన పరికరాలు సమకూర్చింది. సబ్జెక్టు నిపుణులు విద్యార్థులతో ఆన్‌లైన్‌లో మాట్లాడి ల్యాబ్‌ల పనితీరును సమీక్షిస్తున్నారు.

### స్కిల్‌హబ్‌లో షార్ట్ టర్మ్ కోర్సులు...

తెనాలి ఐటీఐలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్‌లో 33 కంప్యూటర్లతో షార్ట్ టర్మ్ కోర్సులు నేర్పుతున్నారు. మోటారు వాహనాల సంస్థలు మారుతీ, మహేంద్ర, పలు పరికరాలను, సౌకర్యాలను కూడా సమకూర్చింది. విద్యార్థులకు అప్రంటీస్ శిక్షణ కూడా ఇచ్చి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. టెక్స్‌టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులు కూడా ఐటీఐలలో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఐటీఐలో శిక్షణ పొందేవారికి ప్రారంభంలోనే రూ.20వేలు జీతం ఉంటోంది. అనుభవం బట్టి పెరుగుతుందని చెబుతున్నారు. పలు పారిశ్రామిక ఆర్థిక మండళ్ల నుంచి ఐటీఐ విద్యార్థుల కోసం డిమాండ్ బాగా ఉందని ప్రిన్సిపాల్ రావి చినవెంకటేశ్వర్లు చెప్పారు.

### శిక్షకుల కొరత...

తెనాలి ఐటీఐలో శిక్షణ ఇచ్చేవారి కొరత గత పదేళ్లగా ఎదుర్కొంటున్నారు. డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ పోస్టులు 27 ఉంటే 13మంది కాంట్రాక్టు సిబ్బందితో నెట్టుకొస్తున్నారు. 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఐటీఐకి కనీసం వాచ్‌మెన్ పోస్టు కూడా భర్తీ కావడం లేదు. సమాజం, పరిశ్రమ ఎదుర్కొంటున్న నిపుణుల కొరతను తీర్చే ఐటీఐలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు.

## నిత్యాన్నదాన పథకానికి భక్తుల విరాళం

● ఒకరు రూ.లక్ష , మరొకరు రూ.51,500

పెదకాకాని, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థాన నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరాళమిచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ బుధవారం తెలిపారు. దుగ్గిరాలకు చెందిన బొల్లు శివసాంబ్రాజ్యం జ్ఞాపకార్థం బొల్లు వెంకటేశ్వర ప్రసాద్ కుమారుడు బొల్లు నాగవెంకట్ రూ.1,00,000 విరాళాన్ని, అదేవిధంగా పాత గుంటూరుకు చెందిన ఆవుల గాలిరెడ్డి జ్ఞాపకార్థం ఆవుల శివకుమార్ రూ.51,500 విరాళం అందించినట్లు తెలిపారు. దాతలకు ప్రత్యేక దర్శనం, వేద ఆశీర్వచనం చేయించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.



సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

## గ్రామాల్లో కుక్కల స్వైర విహారం

● భయాందోళనలో ప్రజలు

కొల్లిపర, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో రోడ్లపైకి వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో ప్రజలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కకాటుకు గురై హాస్పటల్ పాలవుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారని గ్రామస్థులు వాపోతున్నారు. ముఖ్యంగా వల్లభాపురం, మున్నంగి, దావులూరుపాలెం, తూములూరు, అత్తోట, చక్రాయపాలెం, కొల్లిపర గ్రామాల్లో కుక్కల తాకిడి ఎక్కువైంది. ఇటీవల వల్లభాపురంలో 12మంది కుక్కకాటుకు గురయ్యారు. పంచాయతీ కార్యదర్శులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొల్లిపరలో శ్రీవీరభద్రస్వామికాలనీ, కొత్తబొమ్మువానిపాలెం వెళ్ళే రోడ్డులో కుక్కలు గుంపులు, గుంపులుగా చేరి వాహనచోదకులపై దాడి చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నా రు. పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

పొన్నూరు టౌన్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆదేశించారు. పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ విభాగంపై నిర్వహించిన సమీక్షలో పట్టణంలో పురోగతిలో ఉన్న పనుల గురించి ఆరా తీశారు. ఇంజనీరింగ్ అధికారులు మాట్లాడుతూ రూ.4కోట్ల విలువ కలిగిన పనులకు టెండర్లు ఖరారు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ నిధులకు సంబంధించిన 34 పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు వార్డుల్లో పర్యటనల సందర్భంగా ప్రజలు తెలియజేసిన అనేక సమస్యలను ఇంజనీరింగ్ అధికారులకు అందించామని తొలి ప్రాధాన్యంగా ఈ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ప్రతిపాదిత పనులను త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే మెప్మా విభాగంలో సమీక్షపై మాట్లాడుతూ మెప్మా సిబ్బంది పొదుపు మహిళలను వేధిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా పలు విభాగాలపై సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. 1వ వార్డులో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో స్థానిక మహిళలు కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగించాలన్నారు. యోగా డే విజయవంతం చేసేలా అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు, వివిధ విభాగాల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

తెనాలి, మారీసుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): వివాహిత అదృశ్యంపై భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఐతానగర్‌కు చెందిన తన్నీరు వెంకటేష్, భార్య లీలతో తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం లీల మూడో నెల గర్భిణి. అయితే ఈ నెల 13న స్పందనలో డబ్బు కట్టివస్తానంటూ ఇంటి నుండి వెళ్లింది. రాత్రి పొద్దుపోయినా ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో తెలిసిన వారిని, బంధువులను విచారించినా ఆచూకీ తెలియలేదు. ఆమె ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉంది. తాము పనిచేసే తాపీ మేస్త్రి అంకరాజుతో తరచూ ఫోన్‌లో మాట్లాడటం గమనించిన భర్త ఆమెను హెచ్చరించాడు. ఈ క్రమంలోనే ఆమె అదృశ్యమైనట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశాడు. బుధవారం బాధితుడు వెంకటేష్ టూటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడంటూ ఫిర్యాదు

అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడంటూ అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. స్థానిక ప్యాడిసన్ పేటకు చెందిన ఎస్ స్వప్నకు విజయవాడ రూరల్ గ్రామం నున్నకు చెందిన గడ్డం సూర్యతో గత ఏడాది వివాహం జరిగింది. సూర్య హైదారాబాదులో మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లి అయిన కొంత కాలానికే అదనపు కట్నం తీసుకు రావాలని భార్య స్వప్నని శారీరకంగా, మానసికంగా వేధించడం ప్రారంభించాడు. అత్తమామలు కూడా వేధించడం ప్రారంభించారు. వేధింపులు తట్టుకోలేక ఆమె తెనాలిలోని తన పుట్టింటికి వచ్చింది. బుధవారం స్వప్న టూటౌన్ పోలీసులను ఆశ్రయించి వారిపై ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, జూన్ 18(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ వైద్యం చేయించుకునే పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో 18మంది లబ్ధిదారులకు రూ.7.40లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన షేక్ ఆసీఫాకు రూ.36,327, వేమూరి సీతారామయ్యకు రూ.59,995, వి.మణికి రూ.23,920, మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామానికి చెందిన ఇక్కుర్తి సామ్రాజ్యంకు రూ.18,087, కొత్తూరి శ్రీనివాసరావుకు రూ.50,524, దార్ల లక్ష్మీశర్వాణికి రూ.25,350, కొనగా శిరీషాకు రూ.23,920, వడ్డిముక్కలకు చెందిన వడ్రాణం చలపతిరావుకు రూ.23,500, చింతలపూడికి చెందిన తుమ్మల యోగేంద్రకు రూ.20వేలు, ఉప్పరపాలెంకు చెందిన నక్కల జ్ఞానేశ్వరికి రూ.56,852, ముద్రబోయిన లక్ష్మమ్మకు రూ.40 వేలు, దండమూడికి చెందిన దామచర్ల హనుమంతరావుకు రూ.76,800, బ్రాహ్మణ కోడూరుకు చెందిన ఆదిశేషయ్యకు రూ.95,837, వెల్లలూరుకు చెందిన బండి కాళిదాసుకు రూ.18,819, చిన్నఇటికంపాడుకు చెందిన దొరపల్లి సాయికిరణ్‌కు రూ.30 వేలు, ఎం.మధుసూదనరావుకు రూ.40వేలు, వల్లభరావుపాలెంకు చెందిన తలశిల వెంకటేశ్వరరావుకు రూ.64,415 మునిపల్లెకు చెందిన కమనం మరియమ్మకు రూ.35,787 నగదు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయాలి

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), జూన్ 18 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని రాష్ట్ర మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వైకే విశ్వనాథ్ కోరారు. మండల పరిధిలోని నారాకోడూరులో బుధవారం దండోరా నిర్వహించి ఎమ్మార్పీఎస్ జెండా ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. జూలై 7న జరిగే ఆవిర్భావ దినోత్సవం రోజున గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి దండోరా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాగే హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగకు నిర్వహించే సన్మాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మురికిపూడి హృదయరాజు, జిల్లా కార్యదర్శి బాబు, కూచిపూడి సుందరబాబు, వికలాంగుల జిల్లా అధ్యక్షుడు పోలురాజు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నరేంద్రదేవ్ కాలనీ ప్రజలు

## జెండాచెట్టును తరలించాలంటూ ధర్నా

తెనాలి, మారీసుపేట, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): బుర్రిపాలెం రోడ్డులో ముస్లింలు పూజించే జెండాచెట్టును రోడ్డు విస్తరణలలో భాగంగా అక్కడి నుంచి 4వ వార్డులోని నరేంద్రదేవ్ కాలనీకి తరలించడాన్ని ఆ ప్రాంత ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. బుధవారం జెండా చెట్టును యానాది కాలనీలోని గంగానమ్మ తల్లి గుడి పక్కన ఉన్న ఏనిగేటి మునిమ్మ ఇంటి స్థలంలోకి తరలించడానికి అధికారులు పనులను ప్రారంభించారు. కానీ ఆ కాలనీ ప్రజలు జెండా చెట్టును అక్కడికి తరలించడానికి చేస్తున్న పనులను వ్యతిరేకించి అడ్డుకున్నారు. పట్టణంలోని మరో ప్రాంతానికి తరలించాలని కాలనీ ప్రజలు రోడ్డుపై బైఠాయించి నిరసనలు తెలిపారు. కార్యక్రమంలో ఏనిగేటి మునిమ్మ, రెడ్డి రమణమ్మ, చేవూరి శ్రీనివాసరావు, రమేష్, రామకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

## నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

● ఎంపీపీ భీమవరపు పద్మావతి

కొల్లిపర, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాలాభివృద్ధికి కోసం కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, తహసీల్దార్ సిద్ధార్థ, పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ బార్గవ్, ఏవో శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీపీ, షుగర్‌పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

● మండల వైద్యాధికారి నీహ



వల్లభాపురంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

కొల్లిపర, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): బీపీ, షుగర్‌లపై వ్యాధిగ్రస్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యుల సలహాలు, సూచనలు మేరకు మందులు వాడుకోవాలని మండల వైద్యాధికారి నీహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నీహ మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యరీత్యా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న క్యాంపులను ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ఎఫ్‌పీసీ క్యాంపులో మంచంలో ఉన్నవారికి కూడా ఇంటికివెళ్ళి వైద్యసదుపాయం కల్పించనున్నట్లు తెలియజేశారు.

కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ సరళ, ఏఎన్ఎం నాగయామిని, హెల్త్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు సుధ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో సబ్ డివిజనల్ విద్యుత్ కార్యాలయ భవనం

● పెచ్చులూడుతూ ప్రమాదకరంగా శ్లాబ్

తెనాలి, మారీసుపేట, జూన్ 18(ఆంధ్రజ్యోతి): తెనాలి డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం) భవనం శిథిలావస్థకు చేరింది. రైతులకు, గృహ వినియోగదారులకు, వ్యాపార సంస్థలకు విద్యుత్ అవసరమైన వారికి కనెక్షన్లు అందించడం, సమస్య వస్తే ఫిర్యాదులు పరిష్కరించడం వంటివి ఈ కార్యాలయం నుంచే జరుగుతుంటాయి. పట్టణంలోని గుంటూరు, అంగలకుదురు ప్రధాన రోడ్డులో చెంచుపేటలో ఈ రెండు అంతస్థుల భవనం ఉంది. ఈ కార్యాలయంలోనే డీఈ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది విధులు నిర్వహిస్తుంటారు. కాలక్రమేణా ఈ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. పై అంతస్తు శ్లాబ్ పగుళ్లిచ్చి పెచ్చులు ఊడిపడుతున్నాయి. కిటికీల గ్రిల్స్ తుప్పుపట్టి ప్రమాదకరంగా మారాయి. దీంతో గతంలో నిర్వహించిన పలు సేవలు కిందకు మార్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కింది భాగంలో కూడా గోడలు బీటలువారి శ్లాబ్ పెచ్చులూడుతున్నాయి. నిత్యం వేలాదిమంది కార్యాలయానికి రాకపోకలు సాగిస్తుంటారు. భవనం శిథిలావస్థకు చేరడంలో అటు ఉద్యోగులు, ఇటు వినియోగదారులు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమస్యపై దృష్టిపెట్టి నూతన భవనాన్ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.





పెచ్చులూడుతున్న భవనం మొదటి అంతస్తు శ్లాబ్, రెండో అంతస్తు శ్లాబ్